నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 19, మార్చి 2026 16 పేజీలు





## మరో వారంలో రోడ్డెక్కనున్న 'మహిళ ప్రగతి చక్రం'

- మహిళా సాధికారతకు ప్రభుత్వం భారీ అడుగు
- ఆర్టీసీతో నెలకు రూ.69,468 ఆదాయం మహిళా సంఘాలకు
- ఉమ్మడి నల్గొండ జిల్లాకు 57 బస్సులు సిద్ధం

2వ...



# తెలుగు సంవత్సరాది ఉగాది

## నేడు శ్రీ పరాభవ నామ సంవత్సరం ప్రారంభం

- విశాల విశ్వాన్ని సృష్టించిన బ్రహ్మదేవుడు
- ఉగాది పచ్చడికి ప్రాధాన్యత
- పంచాంగ శ్రవణం నిర్వహణకు ఏర్పాట్లు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన వేడుకలను నేడు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోనున్నారు. తెలుగు సంవత్సరాది ఉగాదికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. ఆంగ్ల సంవత్సరం జనవరి 1న ప్రారంభం కాగా ఉగాది చైత్ర శుద్ధ శుక్లపక్ష పాడ్యమి రోజు జరుపుకుంటారు. ఉగ అనగా నక్షత్ర గమనం. ఉగాది సందర్భంగా గృహాలను శుభ్రంగా కడిగి వేకువ జామున గుమ్మాలకు మామిడి తోరణాలను కట్టి షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని సేవిస్తారు. గృహాల్లో, ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహిస్తారు. ఉగాది పచ్చడిని మాత్రం తప్పనిసరిగా సేవిస్తారు. హిందువులకు అత్యంత శ్రేష్టమైన ఉగాది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విశేషంగా జరుపుకుంటారు. వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యావతార దారియైన విష్ణువు వేదాలను బ్రహ్మకు అప్పగించిన శుభ తరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం ఉగాది ఆచరణలోకి వచ్చిందని పురాణాలు పేర్కొంటున్నాయి.

2 లో..



2 లో..

# పరిహారం.. ఇంకెన్నాళ్లీ.. పరిహాసం

## వడగళ్ళ బాధితులకు తప్పని రిక్త హస్తం

- ఏడాది గడుస్తున్న ఎదురుచూపులే
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో పేరుకుపోయిన కోట్లాది రూపాయల పంట నష్టం పరిహారం
- వడగళ్ల వాన , పిడుగుపాటు , తుఫాను నష్టం..
- ప్రభుత్వ మోనం!ఏడాది గడిచినా రూపాయి పరిహారం లేక రైతుల ఆవేదన
- కోట్లలో పంట నష్టం.. ఫైళ్లలోనే నిలిచిపోయిన సహాయం
- అధికారుల చుట్టూ తిరుగుతున్నా.. ఫలితం శూన్యం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :
ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రకృతి విపత్తులతో నష్టపోయిన రైతుల పరిస్థితి రోజురోజుకు దారుణంగా మారుతోంది. వడగళ్ల వానలు, పిడుగుపాట్లు, తుఫానులతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నా, ప్రభుత్వం నుంచి పరిహారం మాత్రం ఇప్పటికీ అందకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. గత సంవత్సరం వడగళ్ల వానలతో వేల ఎకరాల్లో పంటలు నేలమట్టమయ్యాయి. అప్పులు చేసి సాగు చేసిన రైతులు ఒక్కసారిగా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. నష్టం అంచనాలు పూర్తయ్యాయని అధికారులు చెప్పినా, పరిహారం విడుదల మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. ఇదే సమయంలో పిడుగుపాటుకు పశువులు మృతి చెందిన



2వ పేజీలో..

నల్గొండ టౌన్ మార్చి 18, ప్రభాతవార్త:
నల్గొండలో కాంగ్రెస్ గుండాల పాశవిక దాడిలో గాయపడి, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీజేపీ కార్యకర్తలను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ చందర్ రావు బుధవారం పరామర్శించడం జరిగింది.

## కాంగ్రెస్ నాయకుల బూటకపు "మొహబ్బత్ కీ దుకాన్" వెనుక ఉన్న
# అసలు స్వరూపం ఇదే!

### బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ చందర్ రావు

రాజ్యాంగం, ప్రజాస్వామ్యం గురించి నీతులు చెప్పే కాంగ్రెస్, ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి దౌర్జన్యాన్ని, రౌడీయిజాన్ని నమ్ముకోవడం వారి ఫాసిస్ట్ నైజానికి నిదర్శనమని అన్నారు. ఈ పిరికిపంద చర్యకు



# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్

తుర్కపల్లి, మార్చి 18 ప్రభాతవార్త
పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం

2వ పేజీలో..

# తెలుగు సంవత్సరాది ఉగాది

మొదటి పేజీ తరువాయి..

సోమకుడు వేదాలను తీసుకెళ్లి సముద్రంలో దాచుకోగా విష్ణుమూర్తి మత్స్యావతారధారియై సముద్రంలోకి వెళ్లి సోమకుని అనే రాక్షసుడిని వధించి వేదాలను బ్రహ్మ దేవుడికి అప్పగిస్తాడు. ఈ క్రమంలోనే చైత్ర శుద్ధ పార్టీమి రోజు విశాల విశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించినందున అందుకు సంకేతంగా ఉగాది జరుపుకుంటున్నారు. ఉగాది రోజున ఆరు రుచులతో కూడిన ఉగాది పచ్చడిని సేవిస్తారు. తీపి, చేదు, కారం, వగరు, ఉప్పు, పులుపు సమ్మేళనాలతో కూడిన ఉగాది పచ్చడిని తయారుచేసి తాగుతారు. ఈ పచ్చడి కోసం చెరకు, అరటి పండ్లు, మామిడికాయలు, వేప పువ్వు, చింతపండు, జామకాయలు, బెల్లం కూడా వినియోగిస్తారు. ఉగాది పచ్చడి తెలుగు వారికి మహా ప్రసాదం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను కష్టసుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి తెలియజేస్తుంది. తెలుగు సంవత్సరాలు 60 ఉన్నాయి. ప్రభవ నామ సంవత్సరంతో తెలుగు సంవత్సరాలు ప్రారంభమవుతాయి. అక్షయ నామ సంవత్సరంతో ముగుస్తాయి. తిరిగి ప్రభవ నామ సంవత్సరంతో ప్రారంభిస్తారు. నేడు శ్రీ పరాభవ నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది. పంచాంగ శ్రవణం నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. దేవాలయాలలో ఉగాది వేడుకలను నిర్వహించేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆలయాల కమిటీల సభ్యులు ఏర్పాట్లు సిద్ధం చేసి పంచాంగ శ్రవణాన్ని నిర్వహించనున్నారు. సంవత్సర కాలంలో ఆదాయాలు, ఖర్చులు, రాశి ఫలాలు, వర్షాలు, పంటలు, తదితర అంశాలను పంచాంగ శ్రవణంలో వేద పండితులు తెలియజేస్తారు. పంచాంగ శ్రవణంలో ప్రతి ఒక్కరు పాల్గొని తమ జాతకాలను తెలుసుకుంటారు. వ్యాపారస్తులు కొత్త దస్త్రాలను ప్రారంభిస్తారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలలో వివిధ దేవాలయాలు ఉగాది వేడుకలకు పంచాంగ శ్రవణ నిర్వహణకు సిద్ధమయ్యాయి. తెలుగు సంవత్సరాలు అనుకున్న పనులు విజయవంతంగా పూర్తి కావాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఆశలు, లక్ష్యాలకు శ్రీకారం చుట్టే శుభదినం అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా సురక్షితంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. జిల్లా అభివృద్ధిలో అంతా భాగస్వామ్యం కావాలన్నారు. పలువురు సర్పంచులు, మున్సిపాలిటీల చైర్ పర్సన్స్, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, వివిధ పార్టీల నాయకులు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# పరిహారం.. ఇంకెన్నాళ్లీ పరిహాసం

మొదటి పేజీ తరువాయి..

ఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. మూగజీవాలపై ఆధారపడిన రైతులు తీవ్రంగా నష్టపోయినా, వారికి ఇప్పటికీ ఎలాంటి ఆర్థిక సాయం అందకపోవడం గమనార్హం.మెంత తుఫాను ప్రభావంతో కూడా అనేక గ్రామాలు నష్టపోయాయి. ఇళ్లు, పంటలు దెబ్బతిన్న కుటుంబాలు ఇప్పటికీ ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నాయి. కానీ బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఉగ్రరూపంతో ఊడ్చేసినా అకాల వర్షాలు....**

గత సంవత్సరం కురిసినఅకాల వర్షాలు అన్నదాతల వెన్ను వీరిసాయి. చేతికి అందోచ్చిన పంటలన్నీ నేలపాలు అయ్యాయి. పుట్టెడు దుఃఖంలో మునిగిన అన్నదాతలకు ఆపన్న హస్తం అందించి ఆదుకుంటామని నేతలు ఇచ్చిన హామీలు నీటి మూటలుగానే మిగిలాయి. గత సంవత్సరం మెంత తుఫానుతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 13 156 ఎకరాల్లో 12671 మంది రైతులకు సుమారుగా 13.15 కోట్ల పంట నష్టం జరిగినట్లు ప్రభుత్వానికి నివేదికలు అందించారు. సూర్యాపేట జిల్లాలో 7910 మంది రైతులకు చెందిన 74 76 ఎకరాల్లో సుమారుగా 7.47 కోట్ల పంట నష్టం జరిగినట్లు సంబంధిత అధికారులు ప్రభుత్వానికి నివేదికలు అందించారు. అదే నల్గొండ జిల్లాలో 4411 మంది రైతులకు చెందిన 5259 ఎకరాల్లో సుమారుగా 5.25 కోట్ల పంట నష్టం ,యాదాద్రి భువనగిరి జిల్లాలో 350 మంది రైతులకు చెందిన 420 ఎకరాల్లో సుమారు 42.11 లక్షల పంట నష్టం జరిగినట్లు ప్రభుత్వానికి గత ఏడాది సంబంధిత శాఖల అధికారులు పంట నష్టపరిహారం విడుదల కోసం నివేదికలు పంపించారు. ఏడాది గడిచిపోతున్న నేటికి నయా పైసా విడుదల చేయకపోవడంతో నిత్యం బాధిత కుటుంబాలు చెప్పులు అరిగెల ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వారి కోసం తీర్చే నాధుడే కరువయ్యారు.ఉమ్మడి జిల్లాలో కోట్ల రూపాయల మేర పంట నష్టం జరిగినప్పటికీ, పరిహారం ఫైళ్లకే పరిమితమైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇది ఇలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లాలో గత సంవత్సరం ఏప్రిల్ 3 నుంచి మే 2 మధ్యకాలంలో కురిసిన అకావర్షాలతో 119 మంది రైతులకు చెందిన 1737ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖఅధికారులు ప్రభుత్వానికి నివేదికల రూపకంగాఅందించారు. మే16న పిడుగుపాటుకు యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని అడ్డగూడూరు మండలంలోని డి. రేపాక గ్రామంలో ఒక గొర్రెల కాపరికి చెందిన 13 గొర్రెలు, గుండాల మండలం రామారంగ్రామంలో మలిపెద్ది బక్కారెడ్డి అనే రైతుకుచెందిన రెండు పాడి గేదేలు చనిపోయాయి.ఏప్రిల్ 4న పడిన పిడుగుపాటుకు రాజపే మండలం పాముకుంట గ్రామపంచాయతీ పరిధిలోని కాశీం గూడెంలో ఎస్.కె మోలానాకు చెందిన పాడి గేదె, బేగంపేటలో ఉప్పలయ్యఅనే రైతు చెందిన పాడి ఆవు లు చనిపోయాయి.ఏప్రిల్ 11న ఆలేరు మండలం మంతపురిగ్రామంలోపిడుగుపాటుకు పాడి గేదే మృతిచెందింది. అదే నెల 18న పడిన పిడుగుపాటుకురాజపేట మండలం రేణిగుంట గ్రామంలో బండిమల్లయ్య అనే గొర్రెల కాపరికి చెందిన 10గొర్రెలు, 40 మేకలు చనిపోయి బాధితకుటుంబం రోడ్డున పడ్డది. అయినా నేటి వరకుబాధిత కుటుంబాలకు నయా పైసా పరిహారంఅందిన దాఖాలు కనిపించడం లేదు. ఏడాది గడుస్తున్న పరిహార అందకపోవడంతో నిత్య ప్రభుత్వం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కాలం గడిపినా, త్వరలో ఇస్తాం అనే హామీలే తప్ప వాస్తవ చర్యలు కనిపించడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మరో వారంలో రోడ్డెక్కనున్న 'మహిళ ప్రగతి చక్రం'

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

మహిళా సాధికారతకు కొత్త దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 'మహిళ ప్రగతి చక్రం' పేరుతో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో వినూత్న పథకాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు పూర్తి చేసింది.ఈ పథకం కింద మహిళా సంఘాలకు నేరుగా బస్సులను అందజేసి, వాటి నిర్వహణ బాధ్యతలను పూర్తిగా అప్పగించనున్నారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మరో వారం రోజుల్లోనే ఈ బస్సులు రోడ్లపైకి రానుండటం విశేషం.ప్రారంభ దశలో ఉమ్మడి నల్గొండ జిల్లాకు మొత్తం 57 బస్సులు కేటాయించడం ద్వారా ఈ పథకానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. ఒక్కో బస్సు కొనుగోలుకు సుమారు రూ.36 లక్షలు వ్యయమవుతుండగా, ఈ మొత్తాన్ని ప్రభుత్వం పూర్తిగా భరిస్తోంది.మహిళా సంఘాలే స్వయంగా ఈ బస్సులను నడపడం వల్ల వారికి స్థిరమైన ఆదాయం లభించనుంది. అధికారుల అంచనాల ప్రకారం ఒక్కో సంఘానికి నెలకు సుమారు రూ.69,468 వరకు ఆదాయం వచ్చే అవకాశం



ఉంది. ఇది గ్రామీణ మహిళల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించనుంది. ఈ పథకం అమలు ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, ఆర్థిక స్వావలంబన దిశగా బలమైన అడుగు పడనుంది. మహిళలు కేవలం ఆదాయం పొందడమే కాకుండా, సమాజంలో నాయకత్వ పాత్రలను కూడా స్వీకరించే అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది. మరో వారం రోజుల్లో నల్గొండ జిల్లాలో 32, సూర్యాపేట జిల్లాలో 13, యాదాద్రి భువనగిరి జిల్లాలో 12 బస్సుల చొప్పున మహిళా పగధ చక్రాలు రోడ్డు ఎక్కనున్నాయి. ఇది ఇలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆత్మకూరు, చౌటుప్పల్, పోచంపల్లి, రామన్నపేట ,వలిగొండ ,యాదగిరిగుట్ట, అడ్డగూడూరు, గుండాల ,మోటకొండూర్, బొమ్మలరామారం, తుర్కపల్లి మండలా ల పరిధిలోని మండల మహిళా సమైక్యలకు ప్రగతి చక్రాలు అందనున్నాయి

**మిగిలిన మండలాలకు మూడో విడత గుర్తింపు : జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి నాగిరెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 17 మండలాల్లో ప్రస్తుతం 12 మండలాలకు మహిళ ప్రగతి చక్రాలను కేటాయించడం జరిగిందని, మిగిలిన ఐదు మండలాలకు మూడో విడత ప్రగతి చక్రాలను కేటాయించడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి. నాగిరెడ్డి తెలిపారు.

ప్రస్తుతం కేటాయించిన బస్సులకు ఎన్ ఆర్ ఎల్ ఎం గ్రాంట్ కింద ప్రభుత్వం 30 లక్షలు విడుదల చేస్తే మహిళా సంఘాల నుంచి మరో ఆరు లక్షలు కలిపి 36 లక్షల రూపాయలను బస్సులకు చెల్లించడం జరిగిందన్నారు. ప్రస్తుతం యాదాద్రి జిల్లాకు కేటాయించిన బస్సులను యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోకు అద్దెకు అప్పగించడం జరుగుతుందన్నారు .వీటిని ఆర్టీసీ నిర్వాహకులు వినియోగించు కున్నందుకు నెలకు 69 వేల 468 రూపాయలు మహిళా సంఘాలకు అద్దె చెల్లించనున్నారు.



# కాంగ్రెస్ నాయకుల బూటకపు "మొహబ్బత్ కీ దుకాన్" వెనుక ఉన్న అసలు స్వరూపం ఇదే!

మొదటి పేజీ తరువాయి..

పాల్పడిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నామని, నిందితులను కాపాడేందుకు లేదా కేసును నీరుగార్చేందుకు ఏ అధికారి ప్రయత్నించినా చూస్తూ ఊరుకునేది లేదని, అది న్యాయవ్యవస్థను అపహాస్యం చేయడమే అవుతుందని అన్నారు.దోషులకు కఠిన శిక్ష పడేవరకు భారతీయ జనతా పార్టీ తన కార్యకర్తలకు కొండంత అండగా నిలబడి పోరాడుతుంది. కార్యకర్తల జోలికొస్తే సహించే ప్రసక్తే లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి ఉదయ ప్రతాప్, జిల్లా అధ్యక్షుడు నాగం హర్షిత్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాహుల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్, బిజెపి నాయకులు పిల్లి రామరాజు యాదవ్, నూకల వెంకట నారాయణ రెడ్డి, బండారు ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, గోలి మధుసూదన్ రెడ్డి, బిజెపి ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూర రవి తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి..



తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు హాజరు వివరాలను సంబంధిత పరీక్ష అధికారులను అడిగి తెలుసుకున్నారు అన్ని పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులను ప్రధాన గేటు వద్ద పూర్తిస్థాయిలో తనిఖీ చేసిన తర్వాత పరీక్ష కేంద్రంలోకి పంపించాలని అన్నారు. ప్రశ్నాపత్రాలు జవాబు పత్రాల డిపాజిట్ లను పోలీస్ భద్రతతో డిపాజిట్ చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పరీక్షా కేంద్రంలోకి ఇతర వ్యక్తులు వెళ్లకుండా చూడాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల జిరాక్స్ కేంద్రాలు మూసివేసాల చూసుకోవాలన్నారు జిల్లాలో ఎక్కువ మాల్ ప్రాక్టీస్ జరపరాదని పరీక్షల నిర్వహణలో ఎలాంటి నిరక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఇఫ్తార్ విందులు సమానత్వానికి ప్రతీక

**చిట్యాల రూరల్, మార్చి 18, ప్రభాతవార్త :**



ఇఫ్తార్ విందులు సమానత్వానికి ప్రతీకగా నిలుస్తాయని బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రెడపాక సురేష్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం గుంద్రాంపల్లి గ్రామంలోని మస్జీదులో బుధవారం సాయంత్రం ముస్లిం సోదరులకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. నమాజ్ అనంతరం ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఖర్జూర, వివిధ రకాల పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విడిపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ రంజాన్ మాసం పవిత్రత, నియమ నిష్ఠలకు ప్రతీక అన్నారు. ఇఫ్తార్ విందులు మన సమాజంలో సమానత్వం, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. మత భేదాలు లేకుండా అందరం కలిసి ఉండటం మన సంప్ర దాయం అని పేర్కొన్నారు. ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర మాసంలో చేసే తరావీహ్ ప్రార్థనలతో ఆధ్యాత్మిక శాంతి, పుణ్యం లభిస్తాయని, సమాజంలో శాంతి, సౌహార్ద్రం నెలకొనాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బత్తుల నర్సింహ, కొయగూర నర్సింహ, భీమిడి వెంకట్ రెడ్డి, బుస్సు భిక్షపతి, రత్నం నర్సింహ, గోపగోని నర్సింహ, చెరుకుపల్లి సాయిలు, బొడిగె రవీందర్, రత్నం నాగరాజు, బొడిగె ప్రభాకర్, అంబాల మారయ్య, కొయగూర వెంకటేశం, మస్జీద్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ జహంగీర్, మైనారిటీ విభాగం మండల అధ్యక్షుడు మొహమ్మద్ వాజీద్, మొహమ్మద్ గాలీబ్, గాలీబ్ బాబా, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను రద్దు చేయాలి.

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 18**

ట్రంపు పెత్తందారి పోకడల విధానాల మూలంగా యుద్ధాలు జరుగుతున్న నేపథ్యంలో చమరు ధరలుపెరగడం అలాగే గ్యాస్ కొరత ఏర్పడి భారతదేశంలో ఉన్న గ్యాస్ వినియోగదారులంతా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే యుద్ధాన్ని ఆపి శాంతి కపోతాన్ని ఎగురవేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య అన్నారు. గ్యాస్ కొరతను నివారించి అందరికీ గ్యాస్ అందించే పద్ధతుల్లో చర్యలు చేపట్టాలని,అందులో మోడీ ప్రభుత్వం తగిన చొరవ చూపాలని ఆయన కోరారు. బుధవారం నార్కట్ పల్లిలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధం జరుగుతుంటే మోడీ మోన పాత్ర వహించడం ఏ విధంగా సరి అయింది కాదని, మోడీ జోక్యం చేసుకొని యుద్ధాన్ని ఆపే పద్ధతుల్లో ట్రంప్ పై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. వ్యవసాయ కార్మికులకు వరంగా ఉండి కరువు ప్రాంతాల్లో కూలీలను ఆదుకుంటున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో వివిజి రాంజీ బిల్లు తీసుకురావడం అంటే వ్యవసాయ పేదల నోట్ల మట్టి కొట్టడం తప్ప మరొకటి కాదని,వెంటనే వివిజీ రాంజీ బిల్లును రద్దు చేయాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఎనిమిది వందల రూపాయల దిన కూలి ఇచ్చి వ్యవసాయ పేదలందరికీ 200 రోజుల పని కల్పించే పద్ధతుల్లో చర్యలు చేపట్టాలని,కొలతలు నివారిస్తే ఉపాధి లో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకులు,జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు పెద్దులు, ప్రధాన కార్యదర్శి దండు నాగరాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యుడు దండు రవి,దండు శ్రీను, కల్లూరి యాదమ్మ , పోకల వెంకయ్య, నర్సమ్మ,పార్వతమ్మ, సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు

## ఇఫ్తార్‌తో మత సామరస్యం పెంపు

**చిట్యాల రూరల్, మార్చి 18, ప్రభాతవార్త:**



ఇఫ్తార్ మత సామరస్యానికి ప్రతీక అని సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో ముస్లిం సోదరులకు ఆయన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. బుధవారం సాయంత్రం నమాజ్ అనంతరం ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఖర్జూర, వవివిధ రకాల పండ్లను తినిపించి ఉపవాస దీక్షను విడిపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రత, నియమ నిష్ఠలకు ప్రతీక అన్నారు. ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జుంజు రాజు, వార్డు సభ్యులు సాపిడి అనిత, అశోక్, లడే శ్రీనివాస్, నందిపాటి శ్రీనివాస్, నాయకులు నాగంపల్లి కిషోర్, మోటే తిరుమలయ్య, మోకిడి నరసింహ, లడే రాములు, ఎండి ఖలీల్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత తోనే ఆరోగ్యం

### ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 18** నార్కెట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అవాస గ్రామం చౌటబావిలో బుధవారం పారిశుధ్య కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గ్రామంలో పేరుకుపోయిన చెత్తను జేసీబీ సహాయంతో తొలగించడం, పిచ్చి మొక్కలను నిర్మూలించడం వంటి పనులు చేపట్టి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ , ఉపసర్పంచ్ శిరీష ప్రవీణ్ రెడ్డి , పంచాయతీ సెక్రటరీ రవి కుమార్ పాల్గొని పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామస్తులు సైతం ఉత్సాహంగా పాల్గొని తమ వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమం గ్రామంలో పరిశుభ్రతపై చైతన్యాన్ని పెంపొందించడంలో కీలకంగా నిలిచింది.



## దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు....

### మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**దేవరకొండ, మార్చి 18,ప్రభాత వార్త :** దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అన్నదాతలు తమ వ్యవసాయ పనులను ఉగాది నుండి కొత్తగా ప్రారంభిస్తారని, వ్యవసాయ నామ సంవత్సరంగా ఉగాది నిలుస్తుందని ఆయన ఆకాంక్షించారు .ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాలలో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పర్వదినం అని ఆయన పేర్కొన్నారు. ప్రజల శ్రామిక,సాంస్కృతిక జీవనంలో ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు. చెట్లు పచ్చగా చిగురిస్తూ, ప్రకృతి మాత నూతనోత్సాహాన్ని సంతరించుకుంటుందని, అదే నూతనోత్సాహం ప్రజల జీవితాల్లో నిండాలని కోరుకున్నారు. రైతన్నలు, సబ్బండ వర్గాల సంక్షేమం దిశగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్యాచరణ చేపట్టి, ప్రజల జీవితాల్లో మరింతగా గుణాత్మక మార్పును తీసుకురావాలని ఆశించారు. అప్పుడే పరాభవ నామ నూతన సంవత్సరానికి సంపూర్ణత లభిస్తుందని ఆయన అన్నారు. ఉగాది పచ్చడి మాదిరి, జీవితంలో షడ్రుచులను ఆస్వాదిస్తూ ప్రతీ సందర్భాన్ని వివేచనతో ఎదుర్కోవడం ద్వారనే మంచి చెడులు అర్థమై జీవితానికి పరిపూర్ణత చేకూరుతుందని ఆయన తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో సాగునీరు,తాగునీరు పుష్కలంగా లభించి సమృద్ధిగా పంటలు పండి, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.

## విద్యార్థి యువజనోత్సవాలను జయప్రదం చేయాలి.

**దేవరకొండ,మార్చి 18, ప్రభాత వార్త :** భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా విద్యార్థి, యువజనోత్సవాలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ చెప్పారు. ఈనెల 15 నుంచి 23 వరకు నిర్వహించే ఉత్సవాల పోస్టర్ ను బుధవారం దేవరకొండ పట్టణంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ భగత్ సింగ్ రాజ్ గురు, సుఖదేవ్ ల ఆశయ సాధన కోసం యువత, విద్యార్థులు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఏ. రాజేష్, ఎం. లాలు, ఏ. ఈశ్వర్, ఎం. అఖిల్, సి. చరణ్, శివ గణేష్, కే. అజయ్, జె. రాజేష్, ఉదయ్ కుమార్, శ్రీధర్, మనోజ్, యశ్వంత, శ్రీకాంత్, శివ తదితరులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## చికిత్స పొందుతూ కార్మికుడు మృతి

**చిట్యాల రూరల్, మార్చి 18, ప్రభాతవార్త:**



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులోని శ్రీలక్ష్మీ కన్ స్ట్రక్షన్ కంపెనీకి చెందిన గోడ నిర్మాణ పనులు చేస్తూ ప్రమాదవశాత్తూ కిందపడిన కార్మికుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమబెంగాల్ రాష్ట్రం దక్షిణ దినాజ్‌పూర్ జిల్లా కాంతహోరి ప్రాంతంలోని రామచంద్రపూర్ గ్రామానికి చెందిన నారాయణ చంద్ర రాయ్ కూలి పనులు చేస్తూ గత రెండు నెలలుగా వెలిమినేడు శివారులోని శ్రీ లక్ష్మి కన్స్ట్రక్షన్ కంపెనీకి చెందిన గోడ నిర్మాణ పనుల్లో చేస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 13వ తేదీన తోటి కార్మికులతో కలిసి సుమారు 12 అడుగుల ఎత్తులో తడకలపై నిల్చొని గోడ నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తూ కిందపడగా, అక్కడ ఉన్న ఐరన్ రాడ్ తలకు తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతన్ని వెంటనే నార్కెట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ మంగళవారం (మార్చి 17) నారాయణ చంద్రరాయ్ (43) మృతి చెందాడు. ఈమేరకు మృతుని బావ నితిన్ సర్కార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపారు.

## శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకలు

**కట్టంగూర్ మార్చ్ 18, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో శ్రీరామ నవమి పురస్కరించుకొని వసంత నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈనెల 19వ తేదీ నుండి 28 వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఉత్సవాలలో భాగంగా ఉగాది పర్వదినం మొదలు శ్రీరామ నవమి వరకు తొమ్మిది రోజులు నిత్య షోడశోపచార పూజలు, శ్రీరామ యజ్ఞం, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించనున్నారు. శ్రీరామ నవమి రోజు శ్రీ సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి అనంతరం అన్న ప్రసాద వితరణ చేపట్టనున్నారు. కళ్యాణ మరుసటి రోజు శ్రీరామ పట్టాభిషేకం, హనుమాన్ చాలీసా పారాయణం చేపట్టనున్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

## అమావాస్య సందర్భంగా మహా అన్నప్రసాద వితరణ



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి 18** నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ గోవిందమాంబ సమేత జగద్గురు శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో బుధవారం అమావాస్య పురస్కరించుకొని ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాలలో అమ్మవారికి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి మహా అన్నప్రసాద వినియోగానికి తమ వంతు దాతృత్వాన్ని అందించారు దేవస్థాన వ్యవస్థాపకులు పెందోట సోమయ్య ఉమా దంపతులు. ప్రతినెల అమావాస్య రోజు స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు అనంతరం మహా అన్నప్రసాదం వితరణ కార్యక్రమాన్ని దాతల సహకారంతో ఏర్పాటు చేస్తారు. ఈ కార్యక్రమానికి సహకరించదల్చినవారు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని ఈ సందర్భంగా వ్యవస్థాపకులు కోరారు.

## వేతనాలు ఇవ్వాలని డిమాండ్

**నడిగూడెం, మార్చి 18, ప్రభాతవార్త**

:మండల పరిధిలోని 15 గ్రామ పంచాయతీల లో గత రెండు సంవత్సరాలుగా వేతనాలు ఇవ్వడంలేదని బోర్ మెకానిక్ నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలలో సర్పంచులు లేకపోయినా కార్యదర్శులు, ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో పరిపాలన కొనసాగుతున్నప్పటికీ, మండలంలోని అన్ని గ్రామాల్లో బోర్ల మరమ్మత్తులు తాను నిరంతరం నిర్వహిస్తున్నానని తెలిపారు.గ్రామాల ప్రజలకు తాగునీటి సరఫరా అంతరాయం కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో బోర్లను సమయానికి రిపేరు చేస్తున్నప్పటికీ, తనకు రావలసిన జీతం మాత్రం ఇప్పటివరకు చెల్లించలేదని ఆయన వాపోయారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులను ఆశ్రయించినా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. మండల పరిషత్ అధికారుల సూచనల మేరకు ఎంపీడీవో జీతాల చెల్లింపుపై ఆదేశాలు జారీ చేసినప్పటికీ, గ్రామ పంచాయతీ



కార్యదర్శులుస్పందించకపోవడంతో తనకు జీతం అందలేదని నాగరాజు పేర్కొన్నారు. ఇప్పటికే ఎండలు తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో గ్రామ సర్పంచులు బోర్ల మరమ్మత్తుల కోసం తనను సంప్రదిస్తున్నారని ఆయన తెలిపారు. కనీస వేతనం లేకపోయినా సేవలు అందిస్తున్నానని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గత రెండు సంవత్సరాల జీతం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.సర్పంచులు, మండల అధికారులు తన పరిస్థితిని పరిగణలోకి తీసుకుని న్యాయం చేయాలని నాగరాజు విజ్ఞప్తి చేశారు.




## రేపాల గ్రామ భద్రత కోసమే సోలార్ సీసీ కెమెరాలు

**మునగాల, మార్చి 18, ప్రభాతవార్త**

:గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సోలార్ సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని రేపాల గ్రామ సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ అన్నారు.బుధవారం మండల పరిధిలోని రేపాల గ్రామంలో జిల్లా ఎస్పీ కె.నరసింహ ఆదేశాలతో మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో గ్రామ ప్రధాన ప్రవేశ మార్గాల కూడలిలో అత్యాధునిక సోలార్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే గ్రామంలో మరో రెండు ప్రధాన మార్గాల వద్ద,శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద,బొడ్రాయి సెంటర్,పంచాయతీ కార్యాలయ ఆవరణలో సీసీ కెమెరాలు



ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి బ్రహ్మరెడ్డి,గ్రామ పోలీస్ అధికారి నర్రా రవి, మేరుగు బుజ్జిరాజ్,మేరుగు ఎల్లమ్మ శ్రీనివాస్,కాంగ్రేస్ పార్టీ నాయకులు బెజవాడ సీతారాములు, పందిరి పుల్లారెడ్డి,చిట్యాల నర్సిరెడ్డి, గంట సోమన్న,బీఆర్ఎస్ నాయకులు పొనుగోటి రంగా, పందిరి శేషిరెడ్డి,ఎమ్మార్పీస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మేరుగు వెంకటేశ్వర్లు,కాంగ్రేస్ పార్టీ నాయకులు మేరుగు గుమ్మడి, రావులపెంట సతీష్,సోమపంగు శ్రావణ్,జంగపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ముందస్తు ఉగాది వేడుకలు

**నడిగూడెం, మార్చి 18, ప్రభాతవార్త :**



నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో ఉగాది పండుగను పురస్కరించుకొని బుధవారం ముందస్తు వేడుకలు నిర్వహించారు. తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ ప్రాశస్తం గురించి పాఠశాల ప్రిన్సిపాల్ సులోచన కరస్పాండెంట్ బుస్సా మహేష్, విద్యార్థులకు వివరించారు. శ్రీ పరాభవన సంవత్సరంలో విద్యార్థులకు అన్ని శుభాలు కలగాలని కోరారు. విద్యార్థులు షడ్రుసులతో కూడిన ఉగాది పచ్చడి కొత్త కుండలో చేసి విద్యార్థులకు ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సైదులు, సిరాజ్, రాంబాబు, లక్ష్మి, నిషిత, భవాని, మల్లిక, రజియా, వీర కుమారి ,జ్యోతి నాగమణి, స్వప్న ,శిరీష, విజయ పాల్గొన్నారు.

## అదర్శ పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

**.మునగాల, మార్చి 18, ప్రభాతవార్త :**

ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల రక్త పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ శాతాన్ని నిర్ధారించడం జరిగింది . ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ గుండెనొప్పి సమయాల్లో తీసుకోవలసిన జాగ్రత్తల తొ పాటు అతి ముఖ్యమైన సి పి ఆర్ ఏ విధంగా చేయాలో డెమోనిస్ట్రేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక ఆరోగ్యము, మానసిక ఒత్తిడి తగ్గించుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఆత్మహత్యలకు సంబంధించిన మానసిక స్థితి నుండి బయట పడే అంశాలపై విద్యార్థులకు



అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ బూర సైదయ్య గౌడ్, దంత వైద్యులు డాక్టర్ భార్గవ్, డాక్టర్ పూజా మాధురి, పీహెచ్ ఎన్ బేబీ, డాక్టర్ షహనాజ్, డాక్టర్ సునీత, వై సైదులు ఫార్మసీ ఆఫీసర్, కృష్ణవేణి ఏఎన్ఎం, పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు .

## రూ.15 వేల ఆర్థిక సహాయం

**నడిగూడెం,మార్చి 18, ప్రభాతవార్త:**



మానవతా హృదయానికి నిదర్శనంగా, బాల్య మిత్రులు కలిసి తమ స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1974-75 విద్యాసంవత్సరంలో పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న మిత్రులలో షేక్ మోలానా (కత్తులు) ఒకరు. ఆయన కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించారు. మోలానాకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బాల్య మిత్రులు 50 సంవత్సరాల అనంతరం తిరిగి కలుసుకొని, తమ మిత్రుడిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ పరిస్థితిని తెలుసుకొని, మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి, భార్యకు రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యండి అఫ్జల్, చిల్లంచర్ల సత్యనారాయణ, పున్నం గోపాలరావు, కొండా వెంకన్న, కొండా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ దుస్తులు పంపిణీ

**మునగాల, మార్చి 18, ప్రభాతవార్త**

:ముస్లిం సోదరులకు రంజాన్ దుస్తుల ను తాసిల్దార్ సరిత సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వచ్చిన దుస్తులను ముస్లిం సోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీంతో పాటు ప్రభుత్వం రంజాన్ ఇస్తారు కూడా అందిస్తుందన్నారు. రంజాన్ పవిత్ర మాసాన్ని ఉపవాస దీక్షలతో ప్రార్థనలు నిర్వహించి



వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరావు, ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, ఆర్ ఐ మంజుల ముస్లిం సోదరులు ఖాజా మొయినుద్దీన్, జానీ, పాష ,సైదా ,నాగుల్ మీరా పాల్గొన్నారు.

## నేడు గ్రంథాలయంలో కవి సమ్మేళనం

**చిలుకూరు, మార్చి 18, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని బాపూజీ శాఖ గ్రంథాలయంలో నేడు కవి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అభ్యుదయ రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు పుట్టపాక అంజయ్య బుధవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు, అభ్యుదయ రచ్చయుతుల సంఘం గ్రామ శాఖ పక్షాన పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన కవి సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు, సాహితీ ప్రియుతులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## గ్రామ అభివృద్ధి ధ్యేయంగా సంక్షేమ కార్యక్రమాలు

**అనంతగిరి మార్చి 18 ప్రభాత వార్త:**



గ్రామ అభివృద్ధి ధ్యేయంగా సంక్షేమ కార్యక్రమాలు చేపడ ౦తున్నట్లు సర్పంచ్ బొల్లి కొండ జయరాజు తెలిఎ ారు.మండల పరిధిలోనీ వెంకట్రామాపురం గ్రామంలో మహిళా సంఘం భవన తోపాటు పదో వార్డులోని సిసి రోడ్డు నిర్మాణానికి స్థానిక సర్పంచ్ బొల్లికొండ జయరాజు బుధవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల సహకారంతో 10 లక్షల వ్యయంతో మహిళ సంఘం భవనాన్ని,అదేవిధంగా 5లక్షల వ్యయంతో రామ్ రెడ్డి పాలెం ఇందిరమ్మ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టామని తెలిపారు.గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగలక్ష్మి,ఉపసర్పంచ్ చల్ల కోటయ్య,10వ వార్డు మెంబర్ పర్వతం కవిత శ్రీను,పాలకవర్గం,గ్రామ పెద్దలు అమరనేని వేదాంతరావు,వేనేపల్లి దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యలను ఎంచుకోవాలి

**నడిగూడెం, మార్చి 18, ప్రభాతవార్త:**



విద్యార్థుల ఉన్నత సాధనకు కృషి చేయాలని నడిగూడెం మండల ఎస్ఐ అజయ్ కుమార్, సర్పంచ్ దున్న శ్రీనివాస్ లు సూచించారు. బుధవారం నడిగూడెం లోని ఎస్ వి ఆర్ టెక్నో స్కూల్ వార్షికోత్సవ వేడుకలలో వారు పాల్గొన్ని మాట్లాడారు.విద్యార్థులు పాఠశాల దశలోనే ఒక లక్ష్యం నిర్ణయించుకోని ఆ దిశగా అడుగులు వేసి భవిష్యత్తు లో విజయం సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాల కు మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. ప్రాథమిక స్థాయిలోనే విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కారెస్పాండెంట్ ఉపేందర్, ప్రిన్సిపాల్ వెంకటరమణ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**త్రిపురారం, మార్చి 18. ప్రభాతవార్త:.**

ప్రభుత్వ వైద్యం పేదలకు చేరువ చేసేందుకు పేదలకు మెరుగైన వైద్య సేవలం దించే లక్ష్యంతో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా ఉచిత వైద్యారోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు." ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పెద్దదేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన మెగా ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య శిబిరాల నిర్వహణకు చేసిన ఏర్పాట్లు, రోగులకు కల్పిస్తున్న సదుపాయాలు, అందిస్తున్న సేవలు వైద్య పరీక్షలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ చింతమల్ల వనిత, టీ ప్రియాంకలను అడిగి తెలుసుకున్నారు. వివిధ విభాగాలకు చెందిన వైద్యులు అందిస్తున్న సేవలు, రక్తనమూ న సేకరణ, వైద్య పరీక్షల రికార్డును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగేలా బయటి రోగుల సంఖ్య పెంచడంతోపాటు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ వైద్య శిబిరంలో 225 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు తెలిపారు. అంతకుముందు



ఉదయం 9 గంటలకు కున్ రెడ్డి విజయ కుమారి, సర్పంచులు బైరం లక్ష్మి కృష్ణ, గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్ లు వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యా రోగ్యశాఖ అధికారులు డాక్టర్ దీప, వేణుగోపాల్ రెడ్డి, జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, తహశీ ల్దార్ గాజుల ప్రమీల తోపాటు వైద్య ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు రాహుల్, ప్రసాద్ నాయక్, సరస్వతి, సాఫా, సుచరిత, సిహెచ్ఓ మాతంగి వెంకయ్య, సూపర్వైజర్ కమలమ్మ,వైద్యారోగ్య సిబ్బంది పుట్టా గోపాల్ రెడ్డి,లె ల్లేందుల నళి నీకాంత్, కొట్టా వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శులు కోడి రెక్క రాజేందర్, నూనె నిరంజన్ తదితరులున్నారు.

# ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

**గుర్రంపోడు, మార్చి 18, ప్రభాతవార్త :**

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలంతా పరాభవ నామ సంవత్సరంలో సుఖసంతోషాలతో ఉండాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆకాంక్షించారు. తెలుగు నూతన సంవత్సరంలో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో తెలుగు లోగిల్లు కళకళలాడాలని ఆకాంక్షించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ప్రజలందరికీ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పచ్చడి లాగా షడ్రుచుల సమ్మేళనంతో అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకున్నారు.



# సేంద్రీయ వ్యవసాయంతోనే బత్తాయిలో అధిక లాభాలు

**పెద్దవూర మార్చి 18 ప్రభాతవార్త**

సేంద్రియ సాగుతో బతాయిలో అధిక లాభాలు పొందవచ్చని విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ హరీబ్ ఖాన్ అన్నారు. బుధవారం పర్వేదుల గ్రామం రైతువేదిక నందు బత్తాయి సాగుపై సాంకేతిక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బత్తాయి రైతులు రసాయన మందుల వాడకం వలన భూమిలో భూసారం తగ్గి సాగు ఖర్చులు పెరిగి సరైన దిగుబడి రాక బత్తాయి రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రతి రైతు సేంద్రియ పద్ధతిలో సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనుముల క్లస్టర్ ఉద్యాన అధికారి మురళి, వ్యవసాయ శాఖ అధికారి సందీప్ రెడ్డి, ఏరీస్ కంపెనీ ప్రతినిధి నాగేశ్వరావు, బత్తాయి అభ్యుదయ



రైతు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, ఉద్యాన విస్తరణ అధికారి రాంప్రసాద్ జనార్దన్ రెడ్డి,, అగ్రికల్చర్ విస్తరణ అధికారులు రవిచందర్, దేవా తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ ఫలితాల్లో పెద్దవూరవండర్ కిడ్స్‌ఖి విద్యార్థుల ప్రభంజనం

**పెద్దవూర మార్చి 18 ప్రభాతవార్త**

ఇటీవల విడుదలైన జవహర్ నవోదయ విద్యాలయ ఆరో తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాల్లో మండల కేంద్రంలోనివండర్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించారు. ఈ పాఠశాల నుండి ఏకంగా 11 మంది విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన నవోదయ సీట్లను సాధించి పాఠశాల కీర్తిని



చాటారు. ఎస్. చరణ్ తేజ మొదటి ర్యాంక్ సాధించి అగ్రస్థానంలో నిలిచారు. ఆర్. నందిత రెండవ ర్యాంకు . ఎ. అమృత స్వేచ్ఛ నాలగవ ర్యాంకు . ఎన్. మోహన్ 11వ ర్యాంకు సాధించి పాఠశాల గర్వపడేలా చేశారు. వీరితో పాటు మరో ఏడుగురు విద్యార్థులు కూడా నవోదయ సీట్లు సాధించి, మొత్తం 11 మందితో వండర్ కిడ్స్ పాఠశాల రికార్డు సృష్టించింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎస్.కె మోలాలి మాట్లాడుతూ.. విద్యార్థుల కఠోర శ్రమ, ఉపాధ్యాయుల సరైన దిశానిర్దేశం వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు. నవోదయ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో తమ పాఠశాల విద్యార్థులు ఇన్ని సీట్లు సాధించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. విజేతలను, వారి తల్లిదండ్రులను పాఠశాల సిబ్బంది, అశోక్ రాజేశ్వరి స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు

# మత్తు లేని సమాజాన్ని నిర్మాణం చేద్దాం

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 18:**

గంజాయి, డ్రగ్స్ ను నిర్మూలించి మత్తు లేని సమాజాన్ని నిర్మాణం చేద్దామని హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ అన్నారు. బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించే భగత్ సింగ్ స్మారక విద్యార్థి యువజన ఉత్సవాల పోస్టర్స్ తో పాటు గంజాయి డ్రగ్స్ నిర్మిద్దాం అని ప్లే కార్డ్స్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సాయి ప్రశాంత్ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమంలు ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నిర్వహించడం అభినందనీయమన్నారు. యువతను తప్పుదారి పట్టిస్తున్న గంజాయి వంటి మత్తు పదార్థాలు సమాజానికి పెద్ద ప్రమాదమని తెలిపారు. వీటి వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబాలు, భవిష్యత్తులు నాశనం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి విక్రయం, వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఎవరైనా ఈ



అక్రమ కార్యకలాపాలలో పాల్గొంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు,యువత, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జమిందార్ శ్రీనివాసులు, కానిస్టేబుల్ సురేష్, వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, డివిజను అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్, డివైఎఫ్ఐ నాయకులు రామకృష్ణ, నాగరాజు, వర్షిత్, సందీప్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దవూర, మార్చి 18 ప్రభాతవార్త**

ఇటీవల కొత్తగా భూములు పొంది నవారు రైతుభరోసాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సందీప్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో సూచిం చారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28 నాటికి కొనుగోలు, వారసత్వం, ఫౌతి, గిఫ్ట్ ద్వారా భూములు పొంది రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు ప్రస్తుతం రైతుభరోసాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు వెంట రైతు ఆధార్ కార్డు, పట్టదార్ పాసుపుస్తకం, బ్యాంకు ఖాతా పుస్తకం జీరాక్స్ ప్రతులను జతచేయాలని సూచించారు. రైతు భరోసాకు దరఖాస్తు చేయడానికి ఈ నెల 25వరకు గడువు ఉందని వారు పేర్కొన్నారు.

# జె జి ఆర్ 03 ఉగాది శుభాకాంక్షలతో కొత్త సంవత్సరానికి స్వాగతం

**జాజిరెడ్డిగూడెం మార్చి 18 (ప్రభాత వార్త):**

తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా అర్వపల్లి గ్రామ ప్రజలందరికీ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ రావు, ఉప సర్పంచ్ మామిడి శ్రీను ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు ప్రజల సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే విశిష్టమైన పర్వదినమని పేర్కొన్నారు. ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నెలకొని గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబం ఆనందంతో





నిండిపోవాలని, ప్రజలందరూ ఐక్యతతో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే నేడు సాయంత్రం శ్రీ నరసింహ స్వామి దేవాలయంలో నిర్వహించే పంచాంగ పఠన కార్యక్రమానికి గ్రామ ప్రజలు హాజరై ఆశీర్వాదాలు పొందాలని కోరారు.

# ఘనంగా ఇఫ్తార్ విందు

**హాలియా ప్రభాతవార్త మార్చి 18**

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ ముస్లిం మైనారి టీలకు బుధవారం సాయంత్రం హాలియా లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్



మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ పర్వదినాన్ని జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు ముస్లిం మైనారిటీలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ చందర్రావు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కౌన్సిలర్ కుందూరు వెంకట్ రెడ్డి డిప్యూటీ తహసీల్దార్ రఘు వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కాకునూరి నారాయణ, ఆర్ ఐ నవీన్ కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు, నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, గౌహర్ జబీన్ మజాహర్, కడ మంచి శ్రీనివాస్ మర్ల చంద్రారెడ్డి అన్వర్, బాబుద్దీన్, నసీరుద్దీన్, షర్ఫుద్దీన్ మార్కెట్ డైరెక్టర్ గౌస్ పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు. .

# వెంకన్నను పరామర్శించిన డిసిసి అధ్యక్షుడు

**నూతనకల్.. మార్చి 18 ప్రభాత వార్త..**

. మండల కేంద్రానికి చెందిన మహేశ్వరం వెంకన్న పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘ నాయకుడు ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేసుకోవడంతో బుధవారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి సర్పంచ్ గుగులోత్ కృష్ణ నాయక్ ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్ జటంగి గణేష్ బంటు బద్రి కారింగుల రాజు నెల్లుట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు



# రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ కాలం అధిక దిగుబడులు వచ్చే పంటలను వేయాలి

**తుర్కపల్లి, మార్చి 18 ప్రభాతవార్త**

రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ కాలం అధిక దిగుబడి వచ్చే పంటలను వేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారి రమణ రెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రాఫ్ బుకింగ్, డిజిటల్ క్రాస్ బుకింగ్, ఫార్మర్ రిజిస్ట్రీ పథకాలను కార్యక్రమాల నమోదు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమాల పురోగతిని ఏఈఓ లను ప్రైవేటు సర్వేలను అడిగి తెలుసుకున్నారు. దత్తాయపల్లి గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు అమరేందర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో సేంద్రీయ విధానంలో సాగు చేస్తున్న మునగ పంటను పరిశీలించి మునగ ఆకులను ఎండబెట్టి ఆ ఆకులను పొడిచేసి ఆ పొడి తోటి బ్యాగు సూప్ తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ కాలం అధిక దిగుబడి లాభాలను అందించే అద్భుతమైన పంట మునగ పంట అని మునగ ఆకులతో విటమిన్లు పుష్కలంగా ఉంటాయని, అలాగే కాలుష్యం పొటాషియం ఐరన్ ప్రోటీన్ అధికంగా ఉంటాయని అంతర్జాతీయ మునగ పంటకు అధిక డిమాండు ఉందని తెలిపారు. ఈ ప్రాజెక్టును ఎంచుకొని ఇదే తరహాలో జిల్లాలోని 17 మండలాల్లో 17 యూనిట్లు స్థాపించవలసిందిగా గ్రామీణాభివృద్ధి వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశించారు రైతులు అందరూ వరి పంటకు బదులుగా వాణిజ్య ప్రయోజనాలు కలిగిన మునగ పంటను సేంద్రీయ విధానంలో సాగు చేసి అధిక లాభాలు పొందాలని సూచించారు.



అనంతరం జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మాధవితో కలిసి ఆయిల్ఫామ్ నర్సరీ ఆయిల్ ఫామ్ క్షేత్రాలను పరిశీలించారు రైతులు నేషనల్ మిషన్ ఆన్ ఆయిల్ ఫామ్ పథకం సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ సాగు చేసి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పివి రమణారెడ్డి ,జిల్లా ఉద్యాన అధికారి మాధవి, మాధవి సహాయ వ్యవసాయ సంచాలకులు యాదగిరిగుట్ట శాంతి నిర్మల తుర్కపల్లి మండల వ్యవసాయ అధికారి శ్రీ ఉమా, వ్యవసాయ అధికారి రాకేష్ చైతన్య, ఏఈఓ లు రైతులు, తదితరులు పాల్గొన్నారు




## రెయిన్‌బో పాఠశాలలో ఉగాది పండుగ సంబరాలు

**కొండమల్లేపల్లి, మార్చి18, ప్రభాతవార్త:**



కొండమల్లెపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డులో గల రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉగాది పండుగ ఉత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో, నృత్యాలతో, డ్రామాలతో అందరినీ అలరించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులంతా కలిసి ఉగాది పచ్చడిని తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యం. ఆనంద్‌రెడ్డి మాట్లాడుతూ ఉగాది అంటే క్రొత్త ప్రారంభాలకు సంకేతం అని, ఉగాది పచ్చడి, దానిలోని రుచులను అనగా బెల్లం ఆనందం, వేప పువ్వుబాధ, చింతపండు ఆశ్చర్యం, మిరప కోపం, ఉప్పు జీవితంలో రుచులు, వగరు కొత్త అనుభవాలను గురించి తెలియ జేశారు. జీవితం ఒక మిశ్రమం అని, ఎలాంటి పరిస్థితినైనా ధైర్యంగా ఎదుర్కోవాలని, కొత్త సంవత్సరాన్ని సానుకూలంగా ప్రారంభించాలని ఈ పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఫర్మీన్ సుల్తాన, బాలయ్య, సుష్మ, శ్రీలత, నాగమణి, శైలజ, కళ్యాణి, విజయలక్ష్మి ్మ, నిఖిత, కీర్తిచందన, ధనమ్మ, ధనలక్ష్మీ ్మ, అంకిత, సంత, అనంతలక్ష్మి ్మ, హెప్సిలూా, సుజాత, మాధవి, లలిత, కావ్య, శోభారాణి, శోభారాణి, సువర్ణ, సరస్వతీ, స్వాతి, డ్రాయింగ్ టీచర్ ఉమామహేశ్వరి, పిఈటి సంధ్య, డ్యాన్స్ మాస్టర్ చిన్నా, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్ ఆవరణంలో చలి వేంద్రం ప్రారంభం

**మోటకొండూర్, మార్చి 18, ప్రభాతవార్త:**




వేసవికాలం ప్రారం భమై ఎండలు తీవ్ర తరం అవుతుండడంతో ప్రజల దాహార్తి తీర్చాలనే సంకల్పంతో మోటకొండూర్ ఎస్ ఐ డి అశోక్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పోలీస్ స్టేషన్ ఆవరణంలో చలివేంద్రం ను ఎర్పాటు చేశారు. ఎస్సై అశోక్ , సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ లు బుదవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోటకొం డూర్ చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు, ప్రయా నికులు చలివేం ద్రంను సద్విని యోగం చేసుకోవా లని కోరారు. ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ వంగాల నికిత మహేందర్ గౌడ్, వార్డు సభ్యులు జూకంటి మధు, బుగ్గ నాగరాజు, నకిర్త యాదమ్మ ఉప్పలయ్య, గ్రామపం చాయతీ సెక్రెటరీ బుగ్గ సంతోష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్త సంవత్సర ఉగాది వేడుకలు

**తుర్కపల్లి, మార్చి18 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో బుధవారం తెలుగు కొత్త సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి సాంప్రదాయ పాటలతో ఆడి, పాడి ఆనందంగా నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్స్ దశరథ గౌడ్ మాట్లాడుతూ తెలుగు సంవత్సరాది యుగానికి నాంది, ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రకృతి సాసిద్దంగా లభించే మట్టికుండలో చేసే మామిడి, చింత ,వేప, చెరుకు, బెల్లం, కలిగిన షర్టు రుచుల గొప్పతనం తీపి వంటల కమ్మదనం, ఉగాది పచ్చడి ప్రకృతితో మమేకమై ఆనందమయంగా ఉగాది పండుగ గొప్పతనాన్ని గురించి వివరించారు. అనంతరం ఉగాది పచ్చడి తయారు చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రతిమ, ఉపాధ్యాయులు లావణ్య, శైలజ, రాజేశ్వరి ,కల్పన, శిరీష, రామ లీల, స్వీటీ రెడ్డి, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు

## ఇక నుంచి ఆన్ లైన్ ద్వారానే ఇసుక బుకింగ్.....

### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు....

### అక్రమ ఇసుక రవాణా పెరిగిపోయే అవకాశం...

**రాజాపేట, మార్చి 18 ప్రభాతవార్త** రాజపేట మండలంలో ఇసుక అనుమతి కేవలం ఆన్లైన్ ద్వారానే చేసుకోవాలని బుధవారం నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో ఇసుక అవసరం ఉన్న కాంట్రాక్టర్లు గృహ నిర్మాణం చేసుకునేవారు, వివిధ కట్టడాలు చేపడుతున్న వ్యక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా అడ్డుకట్ట కోసం ప్రభుత్వం అమలులోకి తెస్తున్న “మన ఇసుక వాహనం“ ఆదిలోనే హంస పాదు గా మారనుంది. కేవలం ఆన్లైన్ ద్వారానే ఇసుక బుకింగ్ చేసుకోవాలని నిబంధన హడావిడిగా అమలు చేయడంతో ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత మొదలైంది. కేవలం ఐదు ఏరియాలలోని వాగులలో ఇసుక అందుబాటులో ఉండగా కొత్త నిబంధనలు చికాకు తెస్తున్నాయి. దీంతో కొన్ని గ్రామాలలో ప్రభుత్వానికి సంబంధించిన సీసీ రోడ్ల ఏర్పాటు ప్రహరీ గోడల నిర్మాణం పక్కా భవనాల నిర్మాణం ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వ కొత్త నిబంధనలు అక్రమ ఇసుక రవాణాకు అవకాశం కలిగించనిందని పలువురు ఆరోపిస్తున్నారు.

## వ్యాపారస్తులు అభివృద్ధికి సహకరించాలి

**ఆలేరు, మార్చి 18 (ప్రభాతవార్త):**



ఆలేరు మున్సిపల్ అభివృద్ధికి వ్యాపారస్తులు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ అన్నారు. బుధవారం వై ఎస్ ఎన్ గార్డెన్‌లో వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు మాట్లాడుతూ రోడ్డుపై వాహనదారులకు, పాదచారులకు అడ్డుగా ఉన్న ఆక్రమణలను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమానికి తాము సహకరిస్తామని తెలిపారు. అలాగే రోడ్డుపై వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, మెయిన్ రోడ్డుపై దుమ్ము తగ్గించేందుకు స్వీపింగ్ నిర్వహించాలని, ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. దీనికి స్పందించిన చైర్‌పర్సన్, కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వ్యాపారస్తులు సూచించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. వ్యాపారస్తులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, ఆక్రమణల తొలగింపుకు సహకరించాలని సూచించారు. సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, కౌన్సిలర్ లో పాకాల మోనిక, బీజాని కళ్యాణి, యాట శివ, మేనేజర్ జగన్ మోహన్, , పట్టణ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్దే నా లక్షం...

### ...సర్పంచ్ దీప్‌లాల్ నాయక్

**కొండమల్లేపల్లి, మార్చి18, ప్రభాతవార్త:** గ్రామాభివృద్దే తన లక్ష్యమని గౌరికుంట తండా సర్పంచ్ దీప్‌లాల్ నాయక్ అన్నారు. గ్రామంలోని వీధుల్లో రోడ్డు మరమత్తుల్లో భాగంగా బుధవారం ట్రాక్టర్లతో మట్టిని తరలించి మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా పనులు సమర్ధవంతంగా పూర్త య్యేలా సర్పంచ్ పర్య వేక్షించారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. తండాలోని ఎవరైనా ఆపిల్లలలకు వివాహం జరిగితే 5వేల రూపాలు నగదు కానుకగా అందజేస్తున్నట్లు సర్పంచ్ దీప్‌లాల్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయస్వామిని దర్శించుకున్న వార్డు సభ్యులు



**కొండమల్లేపల్లి, మార్చి18, ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు బుధవారం మద్దిమడుగు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఉగాది స్ఫూర్తి, కొత్త లక్ష్యాలతో ముందడుగు వేయాలి

ప్రిన్సిపల్ బొడిగె విజయకుమార్

సౌమ్య విద్యామందిర్ లో ముందస్తు ఉగాది వేడుకలు

విద్యార్థులకు పచ్చడి, భక్షాలు పంపిణీ..

పండుగ ప్రాశస్త్యంపై అవగాహన



**చిట్యాల రూరల్, మార్చి 18, ప్రభాతవార్త :** జీవితంలో కష్టసుఖాలు, లాభనష్టాలు సర్వసాధారణమని, అన్నింటినీ సమంగా స్వీకరిస్తూ ప్రతిరోజును ఆనందంగా గడపాలని, ఉగాది స్ఫూర్తి, కొత్త లక్ష్యాలతో ముందడుగు వేయాలని ప్రిన్సిపల్ బొడిగె విజయకుమార్ అన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో బుధవారం ముందస్తుగా శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షడ్రుచుల సమ్మేళమైన ఉగాది పచ్చడిని, భక్షాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులందరూ ఉత్సాహంగా ఉగాది శుభాకాంక్షలు తెలుపుకొని పచ్చడిని సేవించి, భక్షాలను ఆస్వాదించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బొడిగె విజయకుమార్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ ప్రాశస్త్యం, పంచాంగం, ఉగాది పచ్చడి విశిష్టత, సంస్కృతి సంప్రదాయాల గురించి వివరించారు. ఈ నూతన సంవత్సరంలో విద్యార్థులు అన్నిరంగాల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పండుగలు మన వారసత్వ సంపదగా భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం పాఠశాలలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వసంత ఋతువులో ఉగాది పర్వదినం రోజున చెట్లు పచ్చగా చిగురిస్తూ ప్రకృతి మాత నూతనోత్సాహాన్ని సంతరించుకుంటుందని, అదే ఉత్సాహం విద్యార్థుల జీవితాల్లో నిండి ఉన్నత చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి, సూరోజు హర్షిణి, విద్యార్థులు బోగ ఆనంది, మెట్టు వర్షిత, ఆకుల సుప్రీత్, కొత్త ప్రణీత్, మెట్టు శివతేజ, కార్తీక్, దివ్యశ్రీ, కావ్య, ప్రణవి, రిచిత, శ్రీకృష్ణప్రియ, పవిత్ర, జ్యోతి, ఇందు, రిషా, వర్షిత, సహస్ర, శృతి, హన్సిక, ప్రతీక్, అలీన తదితరులు పాల్గొన్నారు.




# వల్లాల ఆదర్శ పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ప్రారంభం

ప్రిన్సిపల్ కృష్ణమోహన్



**శాలిగౌరారం ప్రభాతవార్త మార్చి 18** శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల ఆదర్శ పాఠశాలలో బుధవారం రోజు స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ను ప్రారంభించడం జరిగిందిఈ యూనిట్ కు స్కౌట్స్ మాస్టర్ గా దామెర్ల కృష్ణయ్య, గైడ్స్ కెప్టెన్ గా బి శ్వేత నియామకం జరిగింది,వీరి ఇద్దరి ఆధ్వర్యంలో వల్లాల ఆదర్శ పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ను పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ ప్రారంభించారు, ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు ఈ స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థులకు చిన్నతనం నుంచే సామాజిక సేవా భావం, క్రమశిక్షణ ,అంకిత భావంతో ఎలా పనిచేయాలి అనే దృక్పథం ఏర్పడుతుంది అని స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉపాధ్యాయులు దామెర్ల కృష్ణయ్య,బి శ్వేత తెలియజేశారు

# పల్లపు వారి ఆధ్వర్యంలో వైభవంగా ఈదమ్మ తల్లి పండుగ

చిట్యాల రూరల్, మార్చి 18, ప్రభాతవార్త :



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో పల్లపు వంశం కులదైవమైన ఈదమ్మ తల్లి పండుగను భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈదమ్మ తల్లి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈదమ్మ తల్లికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, నైవేద్యాలు, చీర, సారెలు సమర్పించారు. భక్తులు ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పల్లపు బుద్ధుడు భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, స్వయంగా వడ్డించారు. పండుగకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు హాజరై ఈదమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారికి బుద్ధుడు శాలువాలతో ఘనంగా సత్కరించి మాట్లాడారు. ఈదమ్మ తల్లి పండుగను పల్లపు వంశం కుటుంబ సభ్యులు, గ్రామప్రజలందరితో కలిసి వైభవంగా జరుపుకోవడం సంస్కృతి, సంప్రదాయానికి గొప్ప గౌరవం అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితం ఆరోగ్యవంతంగా, సుఖసంతోషాలతో సాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, వార్డు సభ్యులు జన్నపాల శ్రీను, పాకాల దినేష్, మేడబోయిన స్వాతి శ్రీను, గుత్తా రవీందర్ రెడ్డి, జన్నపాల రాము, పల్లపు కుటుంబ సభ్యులు రామకృష్ణ, శివ, లక్ష్మీనరసింహ, నోవెందర్, శివ శంకర్ వరప్రసాద్, వెంకటేశం, చిన్న వెంకటేష్, రాకేష్, సాయి, ప్రణవ్, విజయ్, శివరాత్రి కుటుంబ సభ్యులు కొండల్, యాదయ్య, వెంకన్న, మోహన్, నగేష్, శ్రీను, బోదాసు కుటుంబ సభ్యులు వెంకటేష్, ఇరుగదిండ్ల వెంకటేష్, వరికుప్పల వెంకులు తదితరులు పాల్గొన్నారు.

# సృజనతోనే మానసిక వికాసం



**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 18** నకిరేకల్ మండలంలోని తాటికల్లు ఉన్నత పాఠశాలలో ఉగాది సందర్భంగా జరిగిన బాల కవి సమ్మేళనంలో మండల విద్యాధికారి మేక నాగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ప్రజ్ఞా పురం వెంకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎం ఈ ఓ మాట్లాడుతూ బాల్య దశలోనే విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడం ద్వారా మానసిక వికాసానికి బాటలు వేయవచ్చు పిల్లలు సాహిత్య సృజన ద్వారా తమ ఆలోచనలను అనుభూతులను చక్కగా వ్యక్తీకరించవచ్చన్నారు. ప్రధాన వక్తగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త పెరుమాళ్ళ ఆనంద్ మాట్లాడుతూ తాటికల్ విద్యార్థులు కథ, వ్యాసం, కవిత్వం, గేయం మొదలైన ప్రక్రియలలో రచనలు చేస్తుండడం అభినందనీయం అన్నారు. బాల కవి సమ్మేళనంలో 18 మంది విద్యార్థులు తమ కవితలను వినిపించారు. అనంతరం కవిత్వం చదివిన విద్యార్థులందరికీ పుస్తకాలను బహుమతులుగా అందజేశారు. ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మోసంగి హరీష్ చంద్ర, మార్త రాములు, డా. సాగర్ల సత్తయ్య, నర్రా వెంకటరెడ్డి, లొట్లపల్లి కోటయ్య, నూకల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

తహశీల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్



**డిండి, మార్చి 18, ప్రభాతవార్త,** మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పర్వదినం అని మండల తహశీల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్, డిండి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ బాలకృష్ణ లు పేర్కొన్నారు. బుధవారం డిండి మండలకేంద్రంలోని షాదీఖానా వద్ద ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో వారు స్థానిక సర్పంచ్ నల్లగంతుల రవితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ఎంతో నియమ నిష్ఠలతో ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, హిందూ ముస్లింల ఐక్యతతో ముందుకు సాగాలని, అలాంటప్పుడే సమాజం బలంగా ముందుకు వెళతుందన్నారు. రంజాన్ మాసం అంటే ఓపిక, ప్రేమ, సహనం అని ఇవి అన్నిపాటిస్తూ ముస్లిం సోదరులకు దీక్షను కొనసాగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రషీద్, ఖయ్యుమ్, కలీం, ఉమర్, పీర్ మహమ్మద్,ఇస్మాయిల్, సలీం జహంగీర్, లక్ష్మణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు..సిఐటియు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి 18** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని గ్రామపంచాయతీ కార్మికులకు సపరేట్ గ్రాంట్ ఏర్పాటుచేసి వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని, గ్రామపంచాయతీ కార్మికులు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను సిఐటియు నాయకులను అక్రమ అరెస్టులు చేసి నిర్బంధించడాన్ని నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేశారు .శాంతియుతంగా ధర్నా చేయడానికి వెళుతున్న నాయకులను మరియు కార్మికులను అరెస్టు చేయడం నిర్బంధించడం సరైన పద్ధతి కాదని, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రమాద బీమా,పిఎఫ్ ఈఎస్ఐ,సౌకర్యం కల్పించాలని, కార్మికులకు వేతనాల కోసం సపరేట్ గ్రాంట్ ఏర్పాటు చేసి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులు సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ ఆమనగంటి ఐలయ్య,షకీల్,కొండ వెంకటయ్య, మంద ఎల్లయ్య,చేపూరి యాదయ్య,నర్సమ్మ,మల్లమ్మ, ఏర్పుల యశోద, లింగాల పార్వతమ్మ, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.




# గాలికుంటు వ్యాధి టీకాలను సద్వినియోగపర్చుకోవాలి

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి 18** మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో బుధవారం 8వ విడత గాలికుంటు టీకాలను పశువులకు, గేదెలకు వేసే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఎల్లందుల లింగస్వామి, ఉపసర్పంచ్ వద్దే అండమ్మ, పాలకవర్గం సభ్యులతో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఇటువంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.పశువుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నిర్వహించిన ఈ టీకా కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మేడి నవీన్ , దండు రవి, వద్దేపల్లి నిర్మల , పశు వైద్య డాక్టర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సహకరించాలి

## : జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



**నల్లగొండ, మార్చి 18, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో నమోదు కావాలన్నదే ఎన్నికల సంఘం ఉద్దేశమని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమానికి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. బుధవారం తన చాంబర్లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం షెడ్యూల్ ను జారీచేయనున్నదని, ఇందులో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు పోలింగ్ బూత్ వారిగా ఏజెంట్లను నియమించాలని కోరారు. 2002 లో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, 25 సంవత్సరాల తర్వాత తిరిగి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. ఇందులో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎస్ ఐ ఆర్ లో మ్యాపింగ్ కానీ వారిని తప్పనిసరిగా మ్యాపింగ్ చేసుకోమని చెప్పాలన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ భాగంగా ఓటర్ గా నమోద య్యేందుకు ఉన్న అర్హతలు తెలియజేస్తూ భారత పౌరుడై ఉండి ,18 సంవత్సరాలు పూర్తి చేసి, సంబంధిత నియోజకవర్గంలో నివాసి అయి ఉండాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సవ్యంగా నిర్వహించేందుకుగాను అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఈఆర్వోలు, మండల స్థాయిలో ఏఈఆర్ఓ, సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు ఉంటారని కలెక్టర్ వెల్లడించారు. దీన్ని దృష్టి లో ఉంచుకొని అన్ని రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. ఏజెంట్లు పారదర్శకంగా ఉండాలని, వీరి ద్వారా ఓటర్లకు ముఖ్యంగా మ్యాపింగ్ కాని వారికి మ్యాపింగ్ చేసేలా అవగాహన కల్పించాలని, ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ గురించి అందరికి తెలియ జేయాలని ఎన్యుమరేషన్ కానీ వారు తప్పనిసరిగా ఎన్యుమరే షన్ చేయించుకునేలా చూడాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లు మ్యాపింగ్ కాని వారందరూ మ్యాపింగ్ అయ్యేలా అవగాహన కల్పించాలని, ఎన్యుమరేషన్ విషయంలో బిఎల్ఎ లను నియమించడంతో పాటు, బిఎల్వోలు ఇంటింటికి వచ్చినప్పుడు సహకరించాలని, ఎన్యుమరేషన్ దరఖాస్తులను అందరు ఓటర్లకు ఇప్పించేలా చూడాల్సిన బాధ్యత బిఎల్ఏ, బిఎల్ఓ లపై ఉందని ఆయన చెప్పారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా బి ఎల్ ఓ లు గృహాలను సందర్శించడం జరుగుతుందని ఇంకా మ్యాపింగ్ కానీ వారు మ్యాపింగ్ చేయించుకోవాలని, ఎన్యుమరేషన్ కై ఎన్నికల సంఘం సూచించిన 12 డాక్యుమెంట్లలో ఏదో ఒకటి ఆధారంగా చూపించాల్సి ఉంటుందని ఆయన వెల్లడించారు. స్థానిక సంస్థల ఇంచార్జీ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ముంతాజ్ అలీ, బిజెపి నుండి లింగస్వామి, టిడిపి నుండి రఫీ, ఏపిపి నుండి అద్దంకి రవి, సిపిఐఎం నుండి నర్సిరెడ్డి, బి ఎస్ పి నుండి యాదగిరి, బిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, ఎన్సీపీ నుండి రఫీ, ఎం ఐ ఎం నుండి బషీరుద్దీన్ ,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# నిర్మాణాలు పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి

## : జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



**కనగల్,మార్చి 18, ప్రభాతవార్త:** నిర్మాణాలు పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల ను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, తెలకంటి గూడెం లో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. తెలకంటి గూడెంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మిస్తున్న మొత్తం ఇండ్లు, ఇప్పటివరకు ప్రారంభించినవి, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇండ్లు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కాగా ఇందిరమ్మ ఇళ్ల కాలనీలో నీటి ఎద్దడి ఉందని, ఎండాకాలం సమస్య ఎక్కువగా ఉంటుందని, అందువల్ల తాగునీటి సమస్య తీర్చాలని ఇందిరమ్మండ్ల గృహాలబ్ధిదారులు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం దూరం నుండి పైపు లైను వేసుకుని నీటిని తెచ్చుకుంటున్నట్లు వారు తెలిపారు.ఈ విషయమై ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ని తెలకంటి గూడెం కు పంపిస్తానని కలెక్టర్ చెప్పారు. తాగు నీటిని సరఫరా చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించి తెలకంటి గూడెంకు తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తాగునీటి పనులు మంజూరు ఇచ్చిన వెంటనే పనులు ప్రారంభించాల్సిందిగా ఆయన పంచాయతి కార్యదర్శిని ఆదేశించారు

# నాగార్జున ప్రభుత్వ కళాశాలలో వేస్ట్ టు వెల్త్ ప్రదర్శన




**నల్గొండ టౌన్ మార్చి 18, ప్రభాత వార్త:** తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆదేశాల మేరకు నల్గొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఏకో క్లబ్ ఆధ్వర్యంలో వేస్ట్ టు వెల్త్ ప్రదర్శన విజయవంతంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమాన్ని ఏకో క్లబ్ కన్వీనర్ వి.శిరీషా సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. ఉపేందర్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. ఉపేందర్ మాట్లాడుతూ.. "వ్యర్థాలను సంపదగా మార్చడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల సృజనాత్మకత పెంపొందడంతో పాటు సమాజానికి ఉపయోగపడే ఆలోచనలు వస్తాయి" అని అన్నారు.కన్వీనర్ వి. శిరీష మాట్లాడుతూ.. "రోజువారీ జీవితంలో ఏర్పడే వ్యర్థాలను సృజనాత్మకంగా వినియోగించి పునర్వినియోగ వస్తువులుగా తయారు చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చుని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం చాలా అవసరం" అని పేర్కొన్నారు.ఈ ప్రదర్శనలో విద్యార్థులు వ్యర్థ పదార్థాలతో తయారు చేసిన వివిధ ఆకర్షణీయమైన వస్తువులను ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమంలో ఏకో క్లబ్ సభ్యులు కె. శివరాణి, డా. పి. సిద్దేశ్ గౌడ్, డా. డి. కృష్ణ మరియు ఇతర బోధన సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం.



**దేవరకొండ,మార్చి 18, ప్రభాత వార్త :** దేవరకొండ పట్టణంలో ఉన్న మునగాల కొండలరావు (ఎంకెఆర్) ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో ఘనంగా ఆర్ట్స్ గ్రూప్ డిగ్రీ మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థి కావడం ఎంతో గర్వకారణమని, మున్సిపల్ చైర్మన్ పదవి స్వీకరించిన తర్వాత మొదటిసారిగా కళాశాలకు వచ్చి విద్యార్థులకు ఉపన్యాసాన్ని అందించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ రమావత్ రవి మాట్లాడుతూ కళాశాల నుండి వెళ్లిన విద్యార్థులంతా భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ను ఘనంగా సన్మానించారు .ఈ సమావేశంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ సి. లింగమయ్య, సిఓఈ లింగారెడ్డి, డాక్టర్.కె పృథు, కే .రేణుక, వి .మకట్లాల్, ఎం. ప్రభాకర్, పి. మధు, ఎస్. వెంకట్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ వినతి



**నల్గొండ మార్చి 18, ప్రభాత వార్త:** భారతదేశ అత్యున్నత ప్రమాణిక గ్రంథమైన రాజ్యాంగాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, జై భీమ్ మహాసేన జాతీయ అధ్యక్షులు రాజ్యాంగం అంజన్న డిమాండ్ చేశారు.బుధవారం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి హక్కులు, బాధ్యతలు, సమానత్వం వంటి విలువలను నేర్పే అత్యంత ముఖ్యమైన పత్రం అని తెలిపారు.భావి భారత పౌరులుగా ఎదుగుతున్న విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించడం అత్యవసరమని పేర్కొన్నారు. కేరళ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేర్చి, ప్రతి విద్యార్థికి రాజ్యాంగ పుస్తకాలను అందించిన విషయాన్ని గుర్తు చేశారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా చొరవ తీసుకుని పాఠ్యాంశాల్లో రాజ్యాంగాన్ని చేర్చి, విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలను పెంపొందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ దళితవాది విశ్వజన కళామండలి జాతీయ అధ్యక్షులు మాస్టర్జీ, కెవిపియస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శీను, వంటపాక యాదగిరి, రమణ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పర్వదినాన్ని సోదరభావంతో, మతసామరస్యంతో జరుపుకోవాలి

## : జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**నల్లగొండ, మార్చి 18, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆదేశాల మేరకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మైనార్టీలకు దావత్ఇఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.బుధ వారం నల్గొండ లోని స్టార్ ఫంక్షన్ లో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన దావత్ ఏ ఇఫ్తార్ విందులో కలెక్టర్ పాల్గొన్నారు .రంజాన్ సందర్భంగా ప్రభుత్వం పే దమైనార్టీ లకు రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లను (తోఫా) పంపిణీ చేయ నున్నట్లు తెలిపారు.జిల్లాకు మొత్తం 5,250 గిఫ్ట్ ప్యాకెట్లు కేటా యించగా, నల్గొండ నియోజకవర్గానికి 1,250 ప్యాకెట్లు అందజేయ నున్నట్లు చెప్పారు. మైనార్టీ ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని. మైనార్టీలు ఆర్థికంగా, సామాజి కంగా ఎదగడానికి ఈ పథకాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని అల్లా కృపతో శాంతియుతంగా, సౌభ్రాతృ త్వంతో జరుపుకోవాలని, రంజాన్ సమాజంలో ఐక్యతను పెంపొం దించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్ డి.ఎస్.పి శివరాంరెడ్డి డిప్యూటీ మేయర్ అమేర్ అలీ, తహసిల్దార్ పరశురాములు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఎండి బషిరుద్దిన్, డాక్టర్ ఎంఏ ఖాన్,తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**భూదాన్ పోచంపల్లి,మార్చి18, ప్రభాత వార్త:**

ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రైవేట్ ఆస్పత్రుల కన్నా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్య సదుపాయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని మున్సిపాల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ.... ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకమైన సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రైవేట్ ఆస్పత్రిలో వేలకు వేలకు ఖర్చు చేసి ఆర్థికంగా నష్టపోవద్దని ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందిస్తుందని ప్రభుత్వ ఆసుపత్రి వైపు ప్రజల మోగ్గు చూపాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా



ఉప వైద్యాధికారి డాక్టర్ యశోద, మండల వైద్యాధికారి శ్రీవాణి, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, కౌన్సిలర్ కర్నాటి వరలక్ష్మి నరసింహ, మెగా హెల్త్ క్యాంపు డాక్టర్లు సుమంగళి, రక్షిత, సాయి తేజ, వాసుదేవ్ ఆనంద్, కమ్యూనిటీ హెల్త్ అధికారులు నరసింహారెడ్డి, రమాదేవి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శతాబ్దాల సంప్రదాయం.. ఉగాది వేడుకల్లో వైవిధ్యం సంప్రదాయం,

**మోత్కూర్, మార్చి 18 ప్రభాతవార్త:**

ఉగాది అనగానే తెలుగు ప్రజల మనసులో ముందుగా మెదిలేది షడ్రుచుల పచ్చడి, పంచాంగ శ్రవణం, కొత్త ఆశలు. అయితే కొన్ని ప్రాంతాల్లో ఈ పండుగకు స్థానిక సంస్కృతి, విశ్వాసాలు ప్రత్యేక అర్థాన్ని ఇస్తాయి. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో జరుపుకునే ఉగాది వేడుకలు అందుకు సజీవ ఉదాహరణగా నిలుస్తున్నాయి.ఇక్కడ ఉగాది కేవలం సంప్రదాయానికి పరిమితం కాకుండా సామూహిక ఉత్సాహానికి ప్రతీకగా మారింది. షడ్రుచుల పచ్చడితో పాటు చుక్కా, ముక్క అనే ప్రత్యేక ఆచారం ఈ పండుగకు మరింత వైవిధ్యాన్ని తెస్తోంది. ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించడం, జంతు బలి, ఎడ్లబండ్ల ప్రదర్శనలు, వాహనాల ఊరేగింపులు ఇవన్నీ కలసి ఉగాదిని ఒక గొప్ప సామూహిక సంబరంగా మలుస్తున్నాయి. ఆరోగ్యం, పంటల సమృద్ధి, కుటుంబ సంక్షేమం కోసం అమ్మవారిని ప్రార్థించే భావన ఇప్పటికీ కొనసాగుతోంది.ఇలాంటి వేడుకలు సమాజానికి ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తాయి. సంప్రదాయం అనేది మార్పులేని దాని కాదని, కాలానుగుణంగా రూపాంతరం చెందుతూ సమాజాన్ని ఏకం చేసే శక్తిగా ఉండాలని ఇవి



గుర్తుచేస్తాయి. ఒకవైపు పంచాంగ శ్రవణం వంటి శాస్త్రీయ సంప్రదాయాలు కొనసాగుతుండగా, మరోవైపు స్థానిక విశ్వాసాలు కూడా సమాన ప్రాధాన్యత పొందుతున్నాయి.అయితే, ఈ సందర్భంలో కొన్ని అంశాలపై సమాజం ఆలోచించాల్సిన అవసరం ఉంది. జంతు బలి వంటి ఆచారాలపై ఆధునిక దృక్పథంతో చర్చ జరగాలి. పర్యావరణ పరిరక్షణ, జీవహింస నివారణ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని సంప్రదాయాలను సానుకూల దిశగా మలచుకోవడం సమాజానికి మేలు చేస్తుంది.మొత్తానికి, మోత్కూరులో జరుపుకునే ఈ వెరైటీ ఉగాది కేవలం పండుగ మాత్రమే కాదు సంస్కృతి, విశ్వాసం, సామూహిక జీవనానికి ప్రతిబింబం. ఈ సంబరాలు సంప్రదాయాన్ని నిలబెట్టడమే కాకుండా, సమాజాన్ని ఒకే తాటిపైకి తీసుకువచ్చే శక్తిగా నిలుస్తున్నాయి.

## ప్రభుత్వాలు, పాలకులు మారిన పరిష్కారం కాని ప్రజా సమస్యలు

**మోత్కూర్ రూరల్ మార్చి 18 ప్రభాతవార్త**

ప్రభుత్వాలు పాలకులు మారుతున్న మండలంలోని దీర్ఘకాలిక ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని, ఎన్నికలప్పుడు మాత్రమే హామీలు ఇచ్చి అమలు చేయడంలో విఫలం అవుతున్నారని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. బుధవారం మోత్కూర్ మండలం పాలడుగు గ్రామ శాఖ సమావేశం వెండి యాదగిరి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు, పాలకులు మారుతున్న మండలంలోని ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని, మోత్కూర్ మండలంలో రోడ్లు, సాగునీటి కాల్వలు, విద్యా, వైద్యం, ఇలా అన్ని రంగాల అభివృద్ధిలో వెనుకబడి ఉందని, దీర్ఘకాలిక సమస్యలైన ఆర్టీసీ డిపో, 30 పడకల ఆసుపత్రి, పోస్ట్ మార్టం సౌకర్యం, ప్రభుత్వ డిగ్రీ కాలేజి, రెవిన్యూ డివిజన్, సివిల్ కోర్ట్, గురుకులాలకు సొంత



భవనాలు, గుండాల మోత్కూర్ మధ్య బిక్కేరు వాగుపై నూతన బిడ్జి నిర్మాణం లాంటి సమస్యల పరిష్కారానికి మండల ప్రజలు దశబ్దాలుగా ఎదిరి చూస్తున్నారని అన్నారు. గత ఎన్నికల ముందు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, దాదాపు రెండు సంవత్సరాలు గడచిన ఏఒక్క హామీ అమలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, చింతకింది సోమరాజు, దడిపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సింగన్నగూడెం వద్ద నీటి, విద్యుత్ పనులు వెంటనే పూర్తి చేయాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని 2బిహెచ్‌కే గృహాల నిర్మాణ పనులపై అధికార యంత్రాంగం దృష్టి కేంద్రీకరించింది. మిగిలిపోయిన పనులను తక్షణం పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అందించాలనే లక్ష్యంతో కలెక్టరేట్ కార్యాలయంలో కీలక సమీక్ష సమావేశం జరిగింది. అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు , భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ , వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వివిధ శాఖల పనుల పురోగతిని సమీక్షించారు. సింగన్నగూడెం వద్ద నిర్మితమవుతున్న 2బిహెచ్‌కే గృహాలకు తాగునీటి సరఫరా కోసం మిషన్ భగీరథ కింద ట్యాపింగ్ ఏర్పాటు



చేయాలని స్పష్టం చేశారు. ఈ చర్యతో గృహాలకు నీటి కనెక్షన్లు సులభంగా అందేలా మారుతుందని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే 2బిహెచ్‌కే గృహాలు త్వరగా పూర్తవుతాయని, లబ్ధిదారులకు ఆలస్యం లేకుండా అందించవచ్చని అధికారులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జి. రామలింగం , మున్సిపల్ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ, మిషన్ భగీరథ శాఖ, విద్యుత్ శాఖ, హౌసింగ్ శాఖ, పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సుద్దాల గ్రామంలో ఆధ్యాత్మిక శోభ

**గుండాల ,మార్చి 17 ప్రభాతవార్త:**

సుద్దాల గ్రామంలో దైవ సేవలో మరో ముఖ్యమైన ఘట్టంగా యజ్ఞశాల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ పవిత్ర కార్యక్రమాన్ని సమయానికి పూర్తి చేయాలనే లక్ష్యంతో నిర్మాణ పనులు నిరంతరం కొనసాగుతుండగా, ప్రతి దశను అత్యంత శ్రద్ధతో, క్రమబద్ధంగా నిర్వహిస్తున్నారు. యజ్ఞశాల నిర్మాణానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. నాణ్యత, వాస్తు ప్రమాణాలు, ఆధ్యాత్మిక విలువలను సమన్వయం చేస్తూ పనులు కొనసాగుతుండటం విశేషం. మాజీ రాష్ట్ర వాస్తు సలహాదారు సుద్దాల సుధాకర్ తేజ ప్రభాకర్ తేజ స్వయంగా పనులను పర్యవేక్షిస్తూ ప్రతి చిన్న అంశాన్ని పరిశీలిస్తున్నారు. వాస్తు నియమాలకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయా లేదా అన్న విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ఎటువంటి లోపాలు లేకుండా నిరా ్మణం పూర్తయ్యేలా సూచ నలు అం దిస్తు న్నారు. ఆయన మా ర్గదర్శ కత్వంలో పనులు వేగం



గా, సమర్థవంతంగా సాగుతున్నాయి. యజ్ఞశాల నిర్మాణం పూర్తయిన అనంతరం నిర్వహించబోయే యజ్ఞాలు, హోమాలు గ్రామానికి ఆధ్యాత్మిక శాంతి, సౌభాగ్యం, సమృద్ధిని తీసుకురావాలని గ్రామస్థులు విశ్వసిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో భక్తి భావం పెరగడంతో పాటు యువతలో ఆధ్యాత్మిక చైతన్యం విస్తరించనుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.




## రేషన్ డీలర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన రేషన్ డీలర్ల సంఘం

**రామన్నపేట, మార్చి 18 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని రేషన్ డీలర్ చంద్రారెడ్డి సతీమణి ఇటీవల అనారోగ్య కారణాల చేత మృతి చెందగా, బుధవారం మండల డీలర్ల సంఘం ఆధ్వర్యంలో 50 వేల రూపాయలను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు ఎలగాల రాజయ్య మండల అధ్యక్షుడు చిట్టి మాల కుమార్ మాట్లాడుతూ చంద్రారెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గంగాదేవి మహేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఐతరాజు యాదయ్య, కోశాధికారి ఎడ్ల సుదర్శన్ రెడ్డి, మండల డీలర్లు బి. శ్రీనివాస్, టి నరసింహ, రాజు, కిష్టయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరి సోదరులకు రంజాన్ తోఫా ల పంపిణీ

**ఆత్మకూర్ ఎం మార్చి 18 ప్రభాతవార్త.**



ఆత్మకూర్ ఎం మండలంలో పారుపల్లి గ్రామంలో ముస్లిం సోదరి సోదరులకు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనిత ఐలయ్య ఆధ్వర్యంలో బుధవారం నాడు రంజాన్ తోఫా ను సర్పంచ్ దయ్యాల మాధవి శ్రీనివాస్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పృధ్వి ఉపసర్పంచ్ తవిటి మల్లారెడ్డి వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు తవిటి నర్సిరెడ్డి మాజీ ఎంపిటిసి బండ హంస నరసయ్య, మాధవరెడ్డి, ఆంజనేయులు, సరిపోద్దిన్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సరస్వతీ విద్యాలయం లో వార్షికోత్సవ సందర్భంగా సంస్కృతి క కార్యక్రమాలు.

**ఆత్మకూర్ ఎం మార్చ్ 18 ప్రభాత వార్త.**

ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో సరస్వతి విద్యాలయం పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు బుధవారం నాడు వార్షికోత్సవం సందర్భంగా జే ఏ ఎస్ ఫంక్షన్ హాల్ ఘనంగా సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు పాల్గొన్నారు పాఠశాల ప్రిన్సిపాల్ తొర్ర విష్ణు కరస్పాండెంట్ పంజాల నరసయ్య గౌడ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చిన్నతనంలో ఎదుగుతూ ఆటపాటలు చదువుతోపాటు విజ్ఞాన కలిగి ఉండాలంటే కష్టపడి చదివి పై స్థానంలో ఉండాలని వారు సూచించారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు వేషధారణలతో నాట్యం డాన్సులు నాటికలు పిల్లలు వేస్తుంటే తల్లిదండ్రులు ఆనందంలో ఉన్నారు



# నానో ఎరువుల వినియోగానికి రైతులు ఆసక్తి చూపాలి

**మిర్యాలగూడ, మార్చి 18 ప్రభాతవార్త**

పంటల సాగులో నానో ఎరువుల వినియోగానికి రైతులు ఆసక్తి చూపాలని మిర్యాలగూడ ఇంచార్జి ఏ డి ఏ సైదా నాయక్ కోరారు. బుధవారం మండల పరిధిలోని ఐలాపురం గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు నానో ఎరువుల వినియోగంపై ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. నానో యూరియా, నానో డీఏపీ ఎరువుల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. నానో యూరియా వాడకం ద్వారా భూసారం మెరుగుపడి, అధిక దిగుబడులు లభిస్తాయని, రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. అదేవిధంగా పంటలకు రోగనిరోధక శక్తి పెరిగి, చీడపీడల ప్రభావం తగ్గే అవకాశం ఉందని



పేర్కొన్నారు. ఇతర రసాయన మందులతో కలిపీ కూడా నానో యూరియాను స్ప్రే చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూర్య నాయక్, ఏఈవోలు మాలోతు రమేష్ నాయక్ , షఫీ, మాజీ సర్పంచ్ సైదా నాయక్, సంద్రాల వెంకన్న, శ్రీనివాస్, మంగ్త నాయక్, లింగయ్య రైతులు పాల్గొన్నారు.

# యువత ఆదర్శంగా తీసుకోవాలి

**మిర్యాలగూడ, మార్చి 18 ప్రభాతవార్త**

భూస్వామ్య కుటుంబంలో పుట్టినా పీడిత ప్రజల కొరకు అహర్నిశలు పోరాటాలు చేసిన వీరవనిత మల్లు స్వరాజ్యం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మల్లు స్వరా జ్యం నాలుగో వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె నిజాముకు రజాకార్లకు భూస్వాములకు వ్యతిరేకంగా తుపాకీ పట్టి పోరాటాలు చేసి పేదలకు భూ పంపిణీ చేసిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. 10 లక్షల ఎకరాలు పేదలకు పంచడం జరిగిందని, వెట్టిచాకిరిని రద్దు చేయించారని, అలాంటి పోరాటాలు మరువలేని నేటి యువతకు ఆదర్శం అన్నారు. తుది శ్వాస వరకు ఆమె



పోరాటాలు చేసిందని ఆ పోరాటాలు సఫలీకృతం అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు మంగారెడ్డి, పట్టణ కార్యదర్శులు గౌతమ్ రెడ్డి భావండ్ల పాండు జగదీష్ చంద్ర పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**మిర్యాలగూడ,మార్చి 18. ప్రభాతవార్త:.**

ఆడపిల్లలపై అభద్రతాభావం విడనాడి వారిని కాపాడుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ వహించి బాల్యవివాహాల నియంత్రణపై భార్యవివాహాల నిరోధక చట్టం 2006 ను పకడ్బందీగా అమలు చేయాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ వి.హేమ దేవి అన్నారు. మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని బండమీదిగూడెం సెక్టా ర్ లో గల జిల్లా పరిషత్ తడకమళ్ళ పాఠశాలలో మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ రేఖల మమత ఆదేశాల మేరకు బుధవారం నిర్వహించిన భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం లో బాల్యవివాహాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు సర్పంచ్ మేక సైదులు బహుమతులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన వయసు మేరకే యువతీ యువకులకు వివాహాలు చేయాలని ఆడపిల్లలపై అభద్రతాభావం విడనాడి వారు సామాజిక దుష్ప్రచారాల మోజులో



పడకుండా అవగాహన కల్పిస్తూ అబద్దాలతో వారు మోసపోకుండా చూడాలన్నారు. ఆడపిల్లలకు ఆపద వస్తే బాలసదనాలు ఉన్నాయని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉయ్యాలలో వారిని వేయాలన్నారు. ఆడపిల్లల చదువు, అక్రమ దత్తత, వారి భద్రత, డ్రాపౌట్స్ కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వై. అంకిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, కవిత,శోభారాణి, అంగన్వాడీ టీచర్స్ మెహరానిస, ఎండి అబేధా, అంతమ్మ, మాధవి తదితరులున్నారు.

# మైనారిటీల అభివృద్ధికి తగిన ప్రాధాన్యత

**మిర్యాలగూడ, మార్చి 18 ప్రభాతవార్త**

ముస్లిం మైనారిటీల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం తగిన ప్రాధాన్యతనిస్తుందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలు పురస్కరించుకొని బుధవారం తెలంగాణ ప్రభుత్వం తరఫున పట్టణంలోని చిన్న మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విందుకు హాజరైన పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు రాజకీయ ప్రాబల్యం కల్పిస్తున్నది కాంగ్రెస్ పార్టీయేఅన్నారు. రూ. 1 కోటి పది లక్షలతో బంగారు గడ్డ, అవంతిపురం ఈద్గాలలో సీసీ నిర్మానాలతో పాటు రూ. 5 లక్షల వ్యయంతో చిన్న మసీదు, పెద్ద మసీదుల వద్ద ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల కారణంగా హైదరాబాద్లో ఉన్న ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ ముస్లిం మైనారిటీలకు ముందస్తు



రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపినట్లు పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అధ్యక్షతన జరిగిన విందు కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చిలుకూరు బాలకృష్ణ, రాష్ట్ర నాయకులు స్కై లాబ్ నాయక్ నాయకులు గుడిపాటి నవీన్, వివిధ పార్టీల కౌన్సిలర్లు నాయకులు మైనారిటీ సంఘాల ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పంచాంగ శ్రవణం

**తిరుమలగిరి మార్చి 18 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ ప్రభావనామ సంవత్సర ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులంతా సంప్రదాయ దుస్తులలో హాజరైనారు. ఈ సందర్భంగా గంజి దుర్గా ప్రసాద్ పంచాంగ శ్రవణం చేసి అనంతరం ఉపాధ్యాయులు కవి సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కవి డాక్టర్ అదేంటి శంకర్, కందుకూరి అంజయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మారుతున్న సమాజంలో సంస్క ృతి సంప్రదాయాలను

కాపాడుకోవాల్సి న అవసరం మనందరి బాధ్యత అని రాబోయే పరాభ నామ సంవత్స రంలో అందరికీ సకల విజయాల సిద్ధించాలని విద్యార్థులు అందరికీ మంచి జరగాలని ఆయన కోరుకున్నారు. అనంతరం ఉగాది పచ్చడి సేవించి ఒకరికొకరు తెలుగు కొత్త సంవత్స ర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.






# రైతులు భూముల రీ సర్వేకు సహకరించాలి



**నూతనకల్... మార్చి 18 ప్రభాతవార్త,..**

. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వే చేయుటకు గ్రామాలకు వచ్చే రెవిన్యూ సిబ్బందికి ప్రతి ఒక్కరు సహకరించాలని తాసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు బుధవారం మండల పరిధిలోని ఎడవెల్లి పెదనేమిలా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి మాట్లాడుతూ రి సర్వే వలన రైతులకు కలిగే ఉపయోగాలను భూ తగాదాలు లేకుండా భూ సరిహద్దులను ఏర్పాటు చేయుటకు రైతులు సహకరించాలని కోరారు సర్వే అనంతరం రైతులకు భూభారతి చట్టం ప్రకారం భూ ఆధార్ కార్డును ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచులు జటంగి సరిత కృష్ణ చురుకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి సర్వే ల్యాండ్ రికార్డుల అధికారి శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ ఇన్స్పెక్టర్ ప్రకాష్ శైలజ హసన్ సందీప్ ఐ జి పి ఓ లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన సర్పంచ్



**నూతనకల్... మార్చి 18 ప్రభాతవార్త..**

మండల పరిధిలోని యడవల్లి గ్రామ అభివృద్ధి పనుల కోసం నిధుల మంజూరు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ జటంగి సరిత కృష్ణ యాదవ్ బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో తాగునీరు, సిసి రోడ్లు నిర్మాణం అంగన్వాడి భవనాల నిర్మాణం ప్రాథమికోనత పాఠశాలను పీఎం శ్రీ పథకం కింద గుర్తించి నిధులు మంజూరు, కాలువలు, విద్యుత్ సదుపాయాలు వంటి ప్రాథమిక అవసరాలపై ఉన్న సమస్యలను వివరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడానికి తగిన నిధులు లేవని, ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కేటాయిస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బురద కష్టాలకు విముక్తిసర్పంచ్ చొరవతో వీధికి ఊపిరి

**తుంగతుర్తి . మార్చి 18. 18 ప్రభాతవార్త**

కొన్ని నెలలుగా బురదతో నిండిపోయిన గ్రామ వీధితో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ వచ్చారు. మండల పరిధిలో ని వెంపటి గ్రామం లో 8 వార్డు 9వ వార్డు లు వర్షం పడితే దయనీయ పరిస్థితులు నెలకొని, చిన్నపిల్లలు, వృద్ధులు బయటికి రావడం కూడా కష్టమయ్యేది. ఈ సమస్యను గుర్తించిన నూతన సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, ఉప సర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు,వార్డు సభ్యురాలు దేశబోయిన కేతమ్మ స్పందించి, బురదతో నిండిన వీధిలో మట్టి పోయించి పనులను చేపట్టారు. ఈ సందర్భంగా వార్డులలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# కొత్త సంవత్సర ఉగాది ఉజ్వలమైన ప్రగతికి బాట కావాలి

## ఎండీఆర్ హై స్కూల్ చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 18, ప్రభాత వార్త :** తెలుగు సంవత్సరాది ఈ ఉగాది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రగతి బాటగా మారాలని ఎం డి ఆర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణం లో గల ఎండీఆర్ హైస్కూల్ లో శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఉగాది పండగ పర్వ దినాన్ని విద్యార్థులతో కలిసి ఉపాధ్యా యులు ఎంతో ఆనందంగా, ఉత్సాహం గా జరిపారు. పండుగ సందర్భంగా పాఠ శాల ప్రాంగణం అందమైన ముగ్గులతో వేసి మామిడి తోరణాలతో ప్రత్యే కంగా అలంకరించి పండుగ వాతావరణాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా విద్యార్థు లు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని ఉగాది ప్రత్యేకతను ఉపాధ్యాయుల ద్వారా పండుగ విశిష్టత, గొప్పతనం ను తెలుసుకున్నారు. ఈ సందర్భం గా ఎండీ ఆర్ పాఠశాల కరస్పాండెంట్,




చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఉగాది పండుగ మన సంస్క ృతి సంప్రదాయాల ప్రతీక అన్నారు. విద్యార్థులు మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యా, క్రీడా, సాం స్క ృతిక రంగాల్లో రాణించాలని ఆకాం క్షించారు. విద్యార్థులు పాటలు, నృత్యా లు సాంస్క ృతిక కార్యక్రమాలను ప్రదర్శిం చి అలరించారు. ఈ కార్యక్రమంలో ఎ వో నర్సి రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రు లు పాల్గొని విద్యార్థుల తో కలిసి ఉగాది ఉత్స వాల్లో పాల్గొన్నారు.




# యర్రగట్టుతండాలో ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక

**మేళ్ళచెరువు మార్చి 18 ప్రభాతవార్త:**



మండలంలోని యర్రగట్టుతండా గ్రామములో బుధవారం ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా పురవీధులు, మురికికాలువల పారీశుద్ధం, పరిశుభ్రత, కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల పరిశుభ్రత, పారీశుధ్యకార్మికులకు సన్మానములు, ఇంకా వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కార్యదర్శి షేక్ మోసిన్, సర్పంచ్ సోమిరెడ్డి వీరారెడ్డి, ఉపసర్పంచ్ బాణోతు సైది, వార్డుసభ్యులు సునీత, రఘురామ్, జాంమ్లా, మమత, ప్రేమ్కుమార్, వినోద్కుమార్తో పాటు అంగన్వాడీ, ఆశాకర్యకర్తలు, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# రామాపురంలో ఇఫ్తార్ విందు

**మేళ్ళచెరువు మార్చి 18 ప్రభాతవార్త:**

మండలములోని రామాపురం, వేపలమాధారం, కందిబండ, వెంకట రామాపురం వివిధ గ్రామాలలో బుధవారం పవిత్ర రంజాన్ మాస ఉపవాసదీక్షలను ఆచరిస్తున్న ముస్లీంలకు స్థానిక మసీదులలో స్థానిక ప్రజాప్రతినిధులు ఇఫ్తార్ విందును ఏర్పాటుచేసారు. ఈ సంధర్భముగా ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, మసీదుల, ఈద్గాల ముస్లీం మత పెద్దలు అధిక సంఖ్యలో ముస్లీంలు పాల్గొన్నారు.

# ఘనంగా అమావాస్య అర్చనలు, అభిషేకములు

**మేళ్ళచెరువు మార్చి 18 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభుశంభులింగేశ్వరస్వామి శ్రీగోదా భూనీల సమేత శ్రీవెంక టేశ్వరస్వామి, శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాలలో బుధవారం అమావాస్య సంధర్భముగా ప్రత్యేక అర్చనలు, అభిషేకములు, కుంకు మార్చనలు, హారతులు, గోపూజ, దైవ నామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష పూజలు, ఆరాధనలు ఘనంగా జరితాయి. ఈ కార్యక్రమాలలో వెండ్లి లచ్చయ్య, నాగేళ్ళ శంబిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయ శర్మ, సాయిమహేశ్ శర్మ, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ మాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, కూనెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 17 వ అమావాస్య అన్న వితరణకు విశేష స్పందన



**నేరేడుచర్ల మార్చి 18 ప్రభాతవార్త** నేరేడుచర్ల లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం 17వ నెల అమావాస్య అన్నవితరణ కు విశేష స్పందన లభించింది, దాతల సహకారంతో సుమారు 600మందికి అన్నదానం చేశారు, సహకరించిన దాతలు అందరికీ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాసరావు, ఊట్కూరు నటరాజు, కందిబండ శ్రీనివాసరావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, ఉప్పలపుల్లయ్య, చెరుకు రాము , చారగుండ్ల వెంకటేశ్వర్లు, భువనగిరి అంజయ్య, గుండా సత్యనారాయణ, జూలూరు అశోక్ , తాళ్లూరి శ్రీనివాసు, జగిని సురేశ్ , రాచకొండ అంజయ్య , చందా కిషన్ , పాల్వాయి గోపాలకృష్ణ, గొళ్ళసైదయ్య, మాశెట్టి మోహన్ , ఒరుగంటి గణేశ్ , తడకమళ్ళ పరమేశం, వీరవెల్లి శ్రీనివాస్, గరిణె వాసు, రాచకొండ శ్రీనివాస్ , బొడ్డు నాగేశ్వరరావు, చిట్టిపోలు కామేశ్వరరావు, గెల్లి లక్ష్మి నర్సంహ్మారావు, నీలా శ్రీనివాస్ , చెక్క లక్షణ్ , గజ్జల నర్సింహ్మారావు, బొడ్డు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సేవా కార్యక్రమాలతో వాసవి క్లబ్‌ల సామాజిక సేవ

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 18, ప్రభాతవార్త :**



పేద ప్రజలకు సామాజిక ఆర్థికంగా తోడ్పాటునందిస్తూ వాసవి క్లబ్ లు సామాజిక సంక్షేమానికి కృషి చేస్తున్నా యని పలువురు వాసవి క్లబ్ నిర్వాహకు లు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలో అమావాస్య సందర్భంగా 400 మంది పేదలకు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం సేవా కార్యక్ర మాల ద్వారా చేయూత అందిస్తున్నామ ని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐపిసి ఊరి వెంకయ్య, ఆర్ ఎస్ ఉప్పల రామ నరేష్, వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ కరాలపాటి పాపారావు, వాసవి వనిత క్లబ్ లెజెండ్ జెడ్ సి పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వ ర్లు, వాసవి క్లబ్ అధ్య క్షులు వీరవెల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వర్లు, కాలంగి నరసింహారావు, వనితా క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పెను గొండ రాజ్యలక్ష్మి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వెచ్చ శ్యామల, ఆరేటి విజయ లక్ష్మి, బూరుగు శ్రీనివాసరావు, ఉప్పలంచు సతీష్, మా శెట్టి గణేష్, మట్టపల్లి శ్రీమన్నారాయణ, చేపూరి అనంత రాములు, కామిశెట్టి శేఖర్, వరగాని శ్రీనివాసరావు, ఇరుకుల దుర్గా ప్రసాద్, మాధవ్, ప్రవీణ్ అత్తలూరి నరసింహారావు, పెండ్యాల నాని, చిల్లంచ ర్ల గీత, మోనిక సోమిశెట్టి స్రవంతి, దోర్నా ల ద్రయాయకర్, తిపిరిశెట్టి ప్రవళిక హరీష్, గెల్లి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

# పెరల్ ఇన్ఫినిటీ పాఠశాలలో ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే ఉగాది సంబరాలు



**హుజూర్ నగర్ టౌన్, మార్చి 18 ప్రభాతవార్త :**

హుజూర్నగర్ పట్టణంలోని ఫెరల్ ఇన్ఫినిటీ పాఠశాలలో బుధవారం ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలతో పాటు ఉగాది పండుగ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎంపీ మురుగన్ పిల్లై గారు మాట్లాడుతూ చిన్నారులు తమ ప్రాథమిక విద్యను విజయవంతంగా పూర్తి చేసి పై తరగతుల చదువులకు వెళ్లడం ఎంతో సంతోషకరమన్నారు. ప విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి వారి భవిష్యత్తుకు విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి పండుగ ఉగాది పండుగ గొప్పతనం ప్రాముఖ్యతను వివ రించారు. ఉగాది రోజున చేసే సాంప్రదా య ఉగాది పచ్చడి, నవరత్నాలు, కళా సాంస్క ృతిక ప్రదర్శనలతో పండుగ వాతావరణం సృష్టించారు. ఈ కార్యక్ర మం లో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# మహిళాసంఘాల భవనాలకు 90లక్షల నిధులు

**మేళ్ళచెరువు మార్చి 18 ప్రభాతవార్త:**

మండలములోని 9గ్రామాలలో మహిళా సంఘముల భవనములు నిర్మించేందుకు మహత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి 90లక్షల రూపాయలు మంజూరయ్యాయని బుధవారం యం.పి.డి.ఓ.ఖాజాఅజ్గర్అలీ, పంచాయితీరాజ్ ఎ.ఇ. చింతలచెర్వు గోపి తెలిపారు. మండల కేంద్రమైన మేళ్ళచెర్వులో మహిళాసంఘముల భవనము నిర్మించేందుకు 10లక్షలు, మండలంలోని కందిబండలో 10లక్షలు, రేవూరుకు 10లక్షలు, వెల్లటూరుకు 10లక్షలు, వేపల మాధా రంకు 10లక్షలు, యర్రగట్టుతండాకు 10లక్షలు, జగ్గతండాకు 10లక్షలు, హేమ్లాతండాకు 10లక్షలు, కప్పలకుంటతండాకు 10లక్షలతో మహిళా సంఘముల భవననిర్మాణ పనులు జరుగు తాయని వివరించారు.

# రైతులు నానో యూరియా, డి.ఎ.పి. వాడకమును అలవాటుచే సుకోవాలి

**మేళ్ళచెరువు మార్చి 18 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన మేళ్ళచెరువులో బుధవారం జరిగిన సమావేశంలో మండల వ్యవసాయ అధికారి జాకోత్ పద్మ మాట్లాడుతూ మండలములోని అన్ని గ్రామాల రైతులు నానో యూరియా ను, నానో డి.ఎ.పి. వాడకమును అలవాటు చేసుకోవాలని కోరారు. నానో యూరియా, డి.ఎ.పి.తో అధిక దిగుబడులు, అధిక ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. నానో యూరియా, పిచికారి చేయడం వలన వైర్లలో నత్రజని లోపాలను సరిచేస్తూ ఎక్కువ పత్రహరితము మెరుగైన కిరణ జన్యసంయోగక్రియ సామర్థ్యాన్ని మరియు లభ్యతను పెంచుతుందని అన్నారు. వైర్లకు ఆకుల ద్వారా సులభంగా లోపలకు ప్రవేశించి, పూర్తిశాతం నత్రజని మొక్కలను చేరుతుందని 500 యం.యల్. నానోయూరియా బాటిల్ 50 కెజీల యూరియా బస్తాతో సమానంగా పనిచేస్తుందని అన్నారు. నానో డిఎపి వైర్లకు నత్రజని, భాస్వరం సమర్థవంతంగా పూర్తిస్థాయిలో అందుతుందని పిచికారి చేయటం వలన వైర్లకు, మొక్కలకు నత్రజని, భాస్వరం లోపాలను లోటును భర్తీ చేస్తుందని అన్నారు. నానో యూరియా, నానో డిఎపి వలన తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను పొందవచ్చని వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ముదురుతున్న నిషేధిత జాబితా రగడ

### ఆలేరులో బిఆర్ఎస్ ధర్నా...
### యాదగిరిగుట్టలో బిజెపి ధర్నా...
### అసెంబ్లీలో చర్చిస్తా అంటున్న ప్రభుత్వ విప్

**రాజాపేట, మార్చి 18 ప్రభాతవార్త** ప్రభుత్వ స్థలాలను రక్షించే ప్రయత్నంలో ప్రభుత్వం నిషేధిత జాబితాలో నివాసగృహాలు, వ్యవసాయ భూముల జాబితా సిద్ధం చేసింది. ఇప్పుడు ఆ జాబితాలతో జిల్లాలో అయోమయ పరిస్థితి నెల కొన్నది. మా స్థలాలు మాకు కాకుండా పోతాయో అనే భయాందోళన లబ్ధిదారులు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 మండలాలలో సుమారు 39,468 ఇండ్లు రిజిస్ట్రేషన్లు కాకుండా నిషేధిత జాబితాలో చేర్చారు. అయితే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అసెంబ్లీలో చర్చించి పేదలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. పేదవారి ఇంటి స్థలం ప్రభుత్వం తీసుకోదని ఆయన హామీ ఇస్తున్నారు.ఇటీవల యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి నేతలు, ఆలేరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ నేతలు ధర్నా నిర్వహించి ఆ జాబితా నుంచి పేదల ఇండ్ల ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఏవీ నిషేధిత జాబితాలో చేర్చారంటే... యాదాద్రి జిల్లాలో సెక్షన్ 22ఏ ప్రకారం ప్రభుత్వం ఇచ్చిన భూములతో పాటు ఇండ్లను కూడా రిజిస్ట్రేషన్ యాక్ట్ 1908 లోని సెక్షన్ 22ఏలో చేర్చింది. ప్రభుత్వం ఇచ్చిన భూములు, ఇంటి స్థలాలు ముమ్ముందు చేతులు మారకుండా తీసుకునే చర్యల్లో భాగంగానే ఈ సెక్షన్లో చేర్చారు. కాగా, యాదాద్రి జిల్లాలో ఈ తరహాలో ప్రభుత్వ పరిధిలో 28,549 ఎకరాల భూమి, నిషేధిత జాబితాలో 39,468 ఇండ్లు ఉన్నట్లు తేలింది. రిజిస్ట్రేషన్లకు నోచుకోని గృహాలు... యాదాద్రి జిల్లాలో 22ఏ కింద చేర్చిన ఇండ్ల వివరాలు. ఆలేరులో 1,606, అడ్డ గూడూరు 1,041,భువనగిరి 5,000,బొమ్మల రామారం 1,832,చౌటుప్పల్ 3,173, నారాయణ పురం 1,343, రామన్నపేట 2,529, రాజాపేట1,946, యాదగిరిగుట్ట 2,576,వలిగొండ,2,894,మోత్కూరు1,995, బీబీనగర్1,220,మోటకొండూరు1,895,గుండాల 1,730,ఆత్మకూరు(ఎం) 1,616, పోచంపల్లి 2.519,తుర్కపల్లి 4,803 మొత్తంగా జిల్లాలో 427 పంచాయతీల్లో 39,468 ఇండ్ల ఓనర్ల పేర్లతో పాటు ఇంటి నెంబర్లను కూడా సేకరించి 22ఏలో చేర్చారు. ఇందులో చేర్చిన ఇండ్ల క్రయ విక్రయాలు జరిగినా రిజిస్ట్రేషన్ చేయడం సాధ్యపడదు. భువనగిరి మండలంలో అత్యధికం గా 5 వేల ఇండ్లను చేర్చగా, ఆ తర్వాతి స్థానంలో తుర్కపల్లి మండలంలో 4,803 ఇండ్లను చేర్చారు. తక్కువగా అడ్డగూడూరు మండలంలో 1,041 ఇండ్లను చేర్చారు. అత్యధికంగా చౌటుప్పల్ లోని 77 వెంచర్లను చేర్చారు. కొనుగోలు చేసిన వారికి రిజిస్ట్రేషన్ కాకపోవడంతో ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉన్నదని వెంటనే జాబితాను సవరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఏమిటీ 22ఏ చట్టం?రిజిస్ట్రేషన్ చట్టం 1908లోని సెక్షన్ 22ఏ ప్రకారం.. ప్రభుత్వ భూముల అక్రమ విక్రయాలను అడ్డుకోవడమే దీని ప్రధాన లక్ష్యం. అసైన్డ్ భూములు, భూదాన్, ఇనామ్, వక్ఫ్, దేవాదాయ భూములతో పాటు చెరువులు, అటవీ భూములు, రోడ్లు, శ్మశానాలను ఇందులో చేరుస్తారు. ఈ జాబితాలో ఉన్న భూములపై జరిగే ఎలాంటి రిజిస్ట్రేషన్ అయినా చట్టపరంగా చెల్లదు. రిజిస్ట్రేషన్ చేయవద్దని ఇప్పటికే జిల్లా యంత్రాంగం రిజిస్ట్రేషన్ శాఖకు వివరాలను అందించింది. పొరపాటున రిజిస్ట్రేషన్ జరిగినా కోర్టులు వాటిని రద్దు చేస్తాయిఆందోళన వద్దు...తప్పుడు ప్రచారం, వదంతులను నమ్మొద్దు మాలి కృష్ణారెడ్డి, ఆర్ డి ఓ . భువనగిరి22ఏ నిషేధిత జాబితా విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సి న అవసరం లేదు. ఎవరి ఇళ్లను తొలగించరు, భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోదు. చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్లు నిలిచిపోతాయి.

## కార్మికుల హక్కుల కోసమే పోరాటం

**ఆలేరు, మార్చి 18, ప్రభాతవార్త :**

రైల్వే కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని యూనియన్ డివిజనల్ కార్యదర్శి పి. రవీందర్ తెలిపారు. బుధవారం ఆలేరు పట్టణంలో నిర్వహించిన ఆలేరు బ్రాంచ్ వన్ బేక్ కార్మికుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏడీఎస్, సీసీఎస్ అధ్యక్షులు డాక్టర్ చిలుకు స్వామి అధ్యక్షతన ఘనంగా నిర్వహించరూ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం కోసం మజ్దూర్ యూనియన్ నిరంతరం కృషి చేస్తోందని, కార్మికుల సమస్యల పరిష్కారానికి లీగల్ అడ్వైజర్లను ఏర్పాటు చేయడం యూనియన్ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ట్రేడ్ లైసెన్స్‌కు సంబంధించిన సమాచారాన్ని మొబైల్ మెసేజ్ రూపంలో అందించే విధానాన్ని కూడా యూనియన్ అమలు చేస్తోందని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికే యూనియన్ ఏర్పడిందని గుర్తు చేశారు. ఇంజనీరింగ్ విభాగ కార్మికుల కోసం ఇద్దరు నైట్ పెట్రోలింగ్ సిబ్బందిని నియమించాలని, రైళ్ల రద్దీకి అనుగుణంగా ఉద్యోగులను పెంచాలని, కార్మికులపై పని భారం తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమం లో చైర్మన్ తిరుపతి రావు, సెక్రటరీ దేవరాజు, ఎలేందర్, ట్రెజరర్ వేణు బాబు, వైస్ చైర్మన్స్ అసిస్టెంట్ సెక్రటరీ లు జే స్వర్ణలత, బి.రవి కిరణ్, శ్రీధర్,తిరుపతి, ప్రవీణ్, రమేష్, మహేందర్, మహిళా ఉద్యోగులు సరిత, రాజ్యలక్ష్మి, హేమలత, రవళి, ప్రదీప, సరిత, యూత్ కమిటీ మెంబర్ బత్తుల కిరణ్, డెలిగేట్ శ్రీనివాస్, వర్కింగ్ మెంబర్స్ పరశురాములు, వెంకటేష్, శ్రీకాంత్, రాజు, మల్లేష్, జోగు భాస్కర్, బ్రాంచి లెవెల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ..

**ఆలేరు, మార్చి 18,ప్రభాతవార్త :**



ఆలేరు మండలం శారాజ్‌పేట గ్రామంలో ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంతి మధు పాల్గొని మాట్లాడుతూ, రంజాన్ పవిత్ర మాసం దానధర్మాలు, సహనం, సహోదర భావానికి ప్రతీక అని తెలిపారు. ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి కట్టుబడి ఉందని, పేద ముస్లిం కుటుంబాలకు తోడ్పాటు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకమని చెప్పారు. రంజాన్ తోఫా ద్వారా నిత్యావసర సరుకులు అందజేయడం వల్ల పేద కుటుంబాలకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఎండి రసూల్, మున్ని బేగం, వార్డు సభ్యులు నాగరాజు, బాలరాజు, సంతోష్, శ్రీనివాస్, ప్రశాంత్, సునీత, సప్రియా, లలిత తదితరులు పాల్గొన్నారు.

## బజరంగ్ దళ్ నూతన కన్వీనర్‌కు ఘన సన్మానం.

**ఆలేరు, మార్చి 18,ప్రభాతవార్త :**

ఆలేరు పట్టణంలో బజరంగ్ దళ్ నూతన కన్వీనర్‌గా ఎన్నికైన కొమ్ము శ్రావణ్‌ను శ్రీరామ్ సేన ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ శ్రావణ్ మాట్లాడుతూ, భారతదేశంలో హిందూ యువజన సంస్థలలో బజరంగ్ దళ్ ముఖ్యమైన పాత్ర పోషిస్తోందన్నారు. యువత హిందూ ధర్మం, సంస్కృతిని రక్షించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బజరంగ్ దళ్ యువతలో దేశభక్తి, సాంప్రదాయ విలువలను పెంపొందిస్తుందని, గోవుల రక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. ధర్మరక్షణ కోసం హిందూ యువకులంతా ఐక్యంగా ఉండి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ పాసికంటి సంపత్, శ్రీరామ్ సేన ఆలేరు అధ్యక్షుడు మైదం భాస్కర్, ప్రధాన కార్యదర్శి పేరపు ఆనంద్, కోశాధికారి ఆలేటి శ్రీకాంత్, కార్యదర్శి చింతకింది వినయ్, పడకండి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.






## కుర్మసంఘం ఎన్నిక

**రాజపేట మార్చి 18 ప్రభాతవార్త**

రాజాపేట మండలంలోని బొందుగుల కుర్మసంఘం నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం జరిగింది.అధ్యక్షుడుగా బండ ఆంజనేయులు, ఉపాధ్యక్షుడుగా మర్ల సమ్మయ్య,ప్రధాన కార్యదర్శి గవ్వల బాలయ్య,సహాయ కార్యదర్శి బాల్ద భాను, కోశాధికారి బల్ల పెద్దా బాపు,కార్యవర్గ సభ్యులుగా మర్ల పెద్దమల్లేశం, బాల్ద కరుణాకర్,బుగ్గ కరుణాకర్,బాల్ద కనక రాజు, మాపు చిన్న సిద్ధులు,జెట్టా ఆంజనేయులు ఎన్నికయ్యారు.

## అక్రమ ఇంటి నిర్మాణాలపై చర్యలు కోరుతూ కలెక్టర్ కు వినతి.

**రాజాపేట మార్చి 18 ప్రభాతవార్త**



అక్రమ ఇంటి నిర్మాణం గురించి, ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాజాపేట మండలం జాల గ్రామపంచాయతీ సర్పంచి వార్డు సభ్యులు గ్రామ పెద్దలు బుధవారం కలెక్టర్ అనురాగ్ జయంతి కి వినతి పత్రం అందజేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించిన కట్టడాలను ఆపివేయాలని,కొత్త ఇంటి నిర్మాణం చేపట్టిన ఎటువంటి కొత్త కట్టడాలైనా గ్రామ పంచాయతీ యొక్క అనుమతితో నిర్మించుకోవాలని నూతన పాలకవర్గం కలెక్టర్ కి వినతి పత్రం లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంధమల్ల నవనీతనరసింహులు ఉప సర్పంచ్ కొల్లూరి లావణ్య కర్ణాకర్, వార్డు సభ్యులు ఠాగూర్ భగత్ సింగ్ కొల్లూరి సౌజన్య నరేష్, కొండం ధనమ్మ బత్తుల బాలయ్య కొండ ముత్యంరెడ్డి దొమ్మాట లక్ష్మి కొన్యాల పరమేశ్వర్ రెడ్డి గుంటి మదుసుధన్ రెడ్డి పారుపల్లి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

### జిల్లా అదనపు కలేక్టర్ బాస్కర్ రావు



**మోటకొండూర్, మార్చి 18, ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావ రణంలో నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.ఆయన బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పదవతరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో నిర్వహణ ఏర్పాట్లు,విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు.పరీక్షలు ప్రశాంతంగా,ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారు లనుఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచిం చారు.పరీక్షా కేంద్రంలో తాగునీరు,విద్యుత్, ఫ్యాన్లు తదితర అంశాల గురించి అడిగితెలుసున్నారు. పరీక్ష పూర్త యిన తర్వాత పోలీస్ బందోబస్తుతో పరీక్ష పేపర్లను జాగ్రత్తగా తీసుకెళ్ళాలని అన్నా రు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

సూర్యాపేట



వార్త

# అక్రమ రవాణా, అసాంఘిక చర్యల పై పటిష్ట నిఘా

**సూర్యాపేట, మార్చి17, ప్రభాతవార్త :**

జిల్లా ఎస్పీ నరసింహ జిల్లా పోలీసు కార్యాలయం నందు అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి తో కలిసి జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ పోలీసు అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సామాజిక రక్షణ, శాంతి భద్రతల అంశాలు, చట్టాల అమలు, సామాజిక భద్రతలో పౌరుల బాధ్యత, రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల నివారణ, మహిళల భద్రత, యువత భద్రత అంశాల పట్ల విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాల పై పటిష్ట నిఘా ఉంచి నివారించాలని ఆదేశించారు. సమీక్ష లో భాగంగా నేరాల నమోదు, పెండింగ్ కేసులు, కోర్టు మానిటరింగ్, శిక్షలు అమలు, డయల్ 100 కాల్స్, బాధితుల ఇంటి వద్ద నుండి కేసు నమోదు, ప్రజా ఫిర్యాదుల పై స్పందన, వాహనాల తనిఖీ, అనుమానిత వ్యక్తుల కదలికలు, రౌడి షిటర్స్ పై నిఘా, రోడ్డు ప్రమాదాల నిర్మూలన, సైబర్ మోసాల్లో నగదు రిఫండ్, దొంగతనాల కేసుల్లో కేసుల డిటెక్షన్ మొదలగు అంశాలను సమీక్షించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. సైబర్ మోసాలపై, మహిళా భద్రతపై అవగాహన కల్పించాలి అన్నారు. కేసులు పెండింగ్ లేకుండా దర్యాప్తు చేయాలి, వేగంగా పోలీసు సేవలు అందించాలి, ప్రజలకు అందుబాటులో ఉండాలి అన్నారు. పాత నెరస్తులపై నిఘా ఉంచాలి అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, అక్రమ రవాణా నివారణకు నిత్యం తనిఖీలు చేయాలి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సూర్యాపేట డి ఎస్పీ ప్రసన్నకుమార్, డి సి ఆర్ ఇన్స్పెక్టర్ మాగ్దూమ్ అలి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు,సి ఐ లు, ఎస్సై లు, సిబ్బంది ఉన్నారు.

## జిల్లా లో హిందీ పరీక్షకు 14 మంది గైర్హాజర్

**సూర్యాపేట, మార్చి 18 (ప్రభాత వార్త) :**

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 69 కేంద్రాలలో హిందీ పరీక్ష జరిగింది. బుధవారం జరిగిన హిందీ పరీక్ష ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నడిచింది. ఈ పరీక్ష కు రెగ్యులర్ విద్యార్థులు 12,352 మందికి గాను 12,338 మంది హాజరయ్యారు. 14 మంది మాత్రమే గైర్హాజరయ్యారు. ప్రైవేట్ విద్యార్థులు ఇద్దరికీ ఇద్దరూ గైర్హాజరయ్యారు. పరీక్షల నిర్వహణలో భాగంగా 04 స్క్వాడ్ బృందాలు, జిల్లా విద్యాశాఖాధికారి (07 మంది), పరీక్షల విభాగం అధికారి (04 మంది) కలిసి మొత్తం 39 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లా స్థాయి పర్యవేక్షకులు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ధృవీకరించారు. చివ్వెంల మండల కేంద్రంలో : చివ్వెంల మండలంలోని పరీక్ష కేంద్రాలలో కూడా పరీక్షలు సజావుగా జరిగాయి. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్లో ఏర్పాటుచేసిన సెంటర్ లో 175 మంది విద్యార్థులు అందరూ హాజరయ్యారు. కుడ కుడ జెడ్పీహెచ్ఎస్ సెంటర్ లో 260 మందికి గాను 259 మంది హాజరు కాగా, కేవలం ఒక్కరు మాత్రమే గైర్హాజరయ్యారు. తిరుమల గిరి జెడ్పీహెచ్ఎస్ సెంటర్ లో 122 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ లేకుండా పరీక్ష సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించబడిందని జిల్లా విద్యాశాఖాధికారులు తెలిపారు.

## జె జె ఆర్ 01 రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం



**జాజిరెడ్డిగూడెం మార్చి 17 (ప్రభాతవార్త):**

జాజిరెడ్డిగూడెం మండల తహసీల్ కార్యాలయంలో రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు అవసరమైన సరుకులను పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, అర్వపల్లి సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఆర్ఐ జలంధర్ రావు, మార్కెట్ డైరెక్టర్ భైరబోయిన సైదులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భైరబోయిన మహారాజ్, రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సీ పరీక్షా కేంద్రాల తనిఖీ చేసిన తాసిల్దార్

**తిరుమలగిరి మార్చి 18 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మండలంలోని జరుగుతున్న ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాన్ని మండల తాసిల్దార్ హరిప్రసాద్ బుధవారం నాడు తిరుమలగిరి జడ్పీ హైస్కూల్లోని మరియు కృష్ణవేణి ఫాతిమా స్కూల్ లో పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని ఎంఈవో శాంతయ్య, తో కలిసి పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు మాస్ కాఫింగ్ కు కావు లేకుండా చూడాలని ఆయన చెప్పారు విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేలా చేసిన ఏర్పాట్లను వారు పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, ఫస్ట్ ఎయిడ్ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో లాజర్ పరీక్ష కింద నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షలు

**జాజిరెడ్డిగూడెం మార్చి 18 (ప్రభాత వార్త):**



జాజిరెడ్డిగూడెం మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీకాంత్ అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం పరీక్షా కేంద్రాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. అర్వపల్లి జడ్పిహెచ్ఎస్ పరీక్షా కేంద్రంలో 8 పరీక్షా హాళ్లను తనిఖీ చేయగా మొత్తం 197 మంది విద్యార్థులు హాజరై ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాస్తున్నట్లు గుర్తించారు. అలాగే జాజిరెడ్డిగూడెం జడ్పిహెచ్ఎస్ కేంద్రంలో 7 పరీక్షా హాళ్లను పరిశీలించగా 150 మంది విద్యార్థులు హాజరై ఎలాంటి అంతరాయం లేకుండా పరీక్షలు కొనసాగుతున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి, కట్టుదిట్టమైన పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీకాంత్ తెలిపారు.

## రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**సూర్యాపేట టౌన్ , మార్చి 18, ప్రభాతవార్త:**



ముస్లీం సోదరులు రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదితలక్ష్మాది, మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్లో ప్రభుత్వం ఇచ్చిన నియోజకవర్గ స్థాయి దావత్ ఎ ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సూర్యాపేటలో మత సామరస్యంగా అన్ని పండుగలు జరుపుకుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణయ్య, సీఐ వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి ఉల్లా, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, ఏఎంసీ వైస్ చైర్మన్ గట్టు శ్రీను, కౌన్సిలర్లు గునగంటి హేమసతీష్, రాజేశ్వరి రెడ్డి, విజయ్ కుమార్, నాగుల వాసు, పిల్లల భవాని రమేష్, మత పెద్ద అస్రార్, అబ్దుల్ రహీం, ఫరూక్, జావిద్, అయూబ్ ఖాన్, జాని తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్, నవోదయ సీటు సాధించిన ధరావత్ ప్రవీణ్ కుమార్

**సూర్యాపేట మార్చి18, :**



జిల్లాలోని సూర్యాపేట మండల పరిధిలోని పాండు నాయక్ తండ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థి ధరావత్ ప్రవీణ్ కుమార్ గిరిజన కోటాలో రాష్ట్రస్థాయిలో ఐదవ ర్యాంక్ పొంది ఆరవ తరగతి లో సైనిక్ స్కూల్ అడ్మిషన్ సాధించి తన సత్తా చాటారు. అదేవిధంగా ఇటీవల విడుదలైన నవోదయ ఎంట్రన్స్ పరీక్షలో జనరల్ కోటాలో రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంకు సాధించి తన ప్రతిభను మరోసారి నిరూపించుకున్నాడు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కటకం నరసింహస్వామి మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ పోటీ పరీక్షల కోసం ప్రత్యేకమైన శిక్షణను అందిస్తున్నామని, దాని ఫలితంగానే ఈ విజయం లభించిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతిభ చాటిన విద్యార్థిని సూర్యాపేట మండల విద్యాశాఖ అధికారి శ్రీ శేష గాని శ్రీనివాస గౌడ్ మరియు హనుమాన్ నగర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణు దాస్యం యతిపతి రావు గార్లతో పాటుటీయూటీఎఫ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కస్తూరి కిషన్ ప్రసాద్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు అభినందించారు.

## 44వ వార్డ్ లో పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందజేత

**సూర్యాపేట టౌన్, మార్చి 18, ప్రభాతవార్త;**



కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని అన్ని మతాల ను సమానంగా చూస్తుందని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని 44వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ గునగంటి హేమ సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినం సందర్భంగా బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పేద ముస్లింలకు రంజాన్ తోఫాను అందజేసి మాట్లాడారు. పేదల పక్షాన కొట్లాడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, అల్లా ఆశీస్సులతో అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ముస్లింలు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు క్రమశిక్షణ, సహనంతో, 30 రోజులపాటు ఉపవాస నిష్ఠతో ఉంటారని తెలిపారు. మన ప్రాంతం అభివృద్ధి చెందేలా అల్లా శక్తి ని ఇవ్వాలని చెప్పారు. మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, కొణతం రాజేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, ఆలేటి మాణిక్యం, ఇస్రార్ అహ్మద్, షేక్ మన్సూర్ అలీ, బంధు శ్రీధర్ బాబు, ప్రదీప్, జహీర్, మసూద్, సాయి, సోహెల్, మునీర్ ఆలేటి మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు

## నవోదయ పాఠశాలకు ఎంపికైన సాత్విక్

**నూతనకల్.. మార్చి 18 ప్రభాతవార్త.**

.నవోదయ గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశానికి మండల పరిధిలోని అలుగునూరు గ్రామానికి చెందిన గుండగాని సాత్విక్ ఎంపికైనట్లు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉప్పు నాగయ్య బుధవారం తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన సాత్విక్ పట్టుదలతో చదివి 89 మార్కులతో 34 వ ర్యాంకు సాధించి పాఠశాల ప్రవేశానికి ఎంపికైనట్లు వారు తెలిపారు. ప్రవేశ సీటు సంపాదించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నారబోయిన నాగేశ్వర్ రావు,లింగాల శ్రీనివాస్, రేణుక లు,గ్రామస్తులు సాత్విక్ కు అభినందనలు తెలియజేశారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 18 ప్రభాతవా**

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యక్రమంలో బుధవారం కళ్యాణ చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డిలు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కళ్యాణ లబ్ధిదారులు అంతటి దివ్య, ఏనుగు సంతోష, బోయిని నవ్య, చిలువేరు నాగమణి, చిలువేరు పూజ, చిలువేరు విజేత, ముగుదాల నవ్య, సోలాపురం శైలజ, వంగరి ప్రశాంతి, ఎర్రోళ్ల సిరి చందన, ఉప్పర గోని మానస, పందుల దీప్తి, నిదుర గాయత్రి చిలువేరు ప్రశాంతి



లబ్ధిదారులకు కల్యాణ ల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాడూరి బుచ్చిరెడ్డి దశదినకర్మ లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**చౌటుప్పల్, మార్చి 18 ప్రభాతవా**

చౌటుప్పల్ మండలంలోని తూప్రాన్ పేట గ్రామంలో చౌటుప్పల్ మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో బుధవారం నిర్వహించిన తాడూరి వెంకట్ రెడ్డి తండ్రి తాడూరి బుచ్చిరెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, విజయ డెయిరీ ఫెడరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మాజీ ఎంపీ బూరా నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొని బుచ్చిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బుచ్చిరెడ్డి కుటుంబ సభ్యులు మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి తదితరులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఆర్డీవో వెల్మ శేఖర్ రెడ్డి, మండల తహసిల్దార్ వీరాబాయి, దివిస్ పరిశ్రమ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జి పబ్బు రాజు గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెల్గ రాజశేఖర్ రెడ్డి, జిహెచ్ఎంసి బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి, చౌటుప్పల్ డి ఎస్ పి పటోళ్ల మధుసూదన్ రెడ్డి, సీఐ జి మన్మథ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్ భీమిడి ప్రదీప్ జీ, చౌటుప్పల్ మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మునగాల ప్రభాకర్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు మునగాల తిరుపతిరెడ్డి, కంది లక్ష్మారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుండు మల్లయ్య గౌడ్, అర్ధ వెంకట్ రెడ్డి, కొసనం రాకేష్ రెడ్డి, ఏనుగు మాధవరెడ్డి తదితరులతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇండ్లను కూలుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కాలం చెల్లింది.

**ఆత్మకూరు ఎం మార్చి 18 ప్రభాతవార్త.**

రాష్ట్రంలో అవినీతి పాలన ఆర్గారంటీలను పేద ప్రజలు మోసం చేస్తూ భూములను లాగుతూ ఇండ్లను కూలుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెబుతారని ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆరోపించారు బుధవారం నాడు ఆత్మకూర్ ఎం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె ఘాటుగా ప్రభుత్వంపై మంత్రులపై ఘాటుగా విమర్శించారు హైడ్రా పేరుతో మూసి నది వెంట ఉన్న ఇండ్లని కూల్చిన తర్వాత మూసినదిని సందరీ కరణ చేస్తానని కల్లబొల్లి మాటలతో పేద ప్రజలను మోసం చేస్తున్నారని ఆమె విమర్శించారు తర్వాత ఖమ్మం జిల్లాలో భూదానంలో ఉన్నాం ఇండ్లను కూల్చి వారి కుటుంబాలని రోడ్డుకీర్చారని ఆరోపించారు పేద మధ్యతరగతి కుటుంబాలను మోసం చేసిందా గాక ఒక్క



పథకం అమలు చేయలేదని ఆరోపించారు 1908 లో భూములు ఉన్న 22 యాక్టివ్ చట్టం ప్రకారం భూమిలో జాబితాలను పక్కనపెట్టి పేదల భూములపై ఇండ్లపై కూల్చి ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి,మాజీ పి పూర్ణచందర్ రాజు మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, నాయకులు భాష బోయిన ఉప్పలయ్య యాస ఇంద్రారెడ్డి లగ్గాని రమేష్ కోలా సత్తయ్య, సోలిపురం అరుణ కోర బిక్షపతి యాస అంజిరెడ్డి సప్పిడి పురుషోత్తం రెడ్డి హైమాద్ అజీముద్దీన్ రంగ సత్యనారాయణ బూడిది వెంకన్న ఎలిమినే టి ఏలేందర్ . లోడి ప్రదీప్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## మహిళా సాధికారతకు ఊతం



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రామీణ మహిళల సాధికారతకు మరో ముందడుగు పడింది. జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ పరిధిలో అమలవుతున్న అజీవికా గ్రామీణ ఎక్స్‌ప్రెస్ పథకం కింద మోటకొండూరు గ్రామానికి చెందిన నాంపల్లి భార్గవి కు ఆటోను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అనేక అవకాశాలను కల్పిస్తున్నదని తెలిపారు. అజీవికా పథకం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని, మహిళలు వాటిని వినియోగించుకుని కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవాలని సూచించారు. సంఘాల ద్వారా ముందుకు వస్తున్న మహిళలకు మరింత ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో గోదాముల విస్తరణకు గ్రీన్ సిగ్నల్

**40 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యానికి ప్రణాళికలు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ .భాస్కర్ రావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లాలో వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయాలు తీసుకుంది. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో గోదాముల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ప్రస్తుతం జిల్లాలో గోదాముల సదుపాయం తక్కువగా ఉండటంతో, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని కొత్త గోదాముల నిర్మాణానికి చర్యలు ప్రారంభించారు. వరల్డ్ లార్జెస్ట్ గ్రీన్ స్టోరేజ్ స్కీమ్ కింద సహకార సంఘాల ద్వారా ఈ గోదాములు నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టుకు నాబార్డు ద్వారా ఆర్థిక సహాయం లభించనుంది. జిల్లాలో రైలు, రోడ్డు రవాణా సౌకర్యాలకు సమీపంలో భూమి అందుబాటులో ఉన్న మూడు సహకార సంఘాలను ఎంపిక చేసి, అక్కడ గోదాములు నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే సుమారు 40 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం జిల్లాలో అందుబాటులోకి రానుంది. రైతులకు తమ పంటలను భద్రంగా నిల్వ చేసుకునే అవకాశం కలుగుతుంది. అదేవిధంగా, గ్రామీణ ప్రాంత ప్రజలకు తక్కువ ధరలలో మందులు అందించేందుకు ప్యాక్స్ జనఔషధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని కమిటీ నిర్ణయించింది. దీని ద్వారా గ్రామీణ ప్రజలకు నాణ్యమైన ఔషధాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి మురళి రమణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకట రమణారెడ్డి ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




## నూతన తెలుగు సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**చౌటుప్పల్, మార్చి 18 ప్రభాతవా**

చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య గౌరవ అధ్యక్షులు పెద్ది సుధాకర్ శర్మ ఆధ్వర్యంలో తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రూపొందించిన నూతన తెలుగు సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళీ, ధర్మకర్తలు కామశెట్టి చంద్రశేఖర్, వరకాల రవి, తమిశెట్టి నరసింహ, రోహిత్ దీపక్ శుక్ల, పెద్ది కృష్ణ, పెద్ది కిషోర్ శర్మ, ఆసీస్ కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చకిలం నరసింహారావు, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు జాలిగామా నాగరాజరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ పాఠశాల లో ఘనంగా ఉగాది పండుగ సెలబ్రేషన్.

**ఆత్మకూర్ ఎం మార్చి 18 ప్రభాత వార్త.**



ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో బ్రిలియంట్ పాఠశాలలో ఉగాది పండుగ పురస్కరించుకొని సెమీ ఉగాది సెలబ్రేషన్ బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ప్రతి కంఠం పావని మాట్లాడుతూ విద్యార్థినీలకు ఉగాది పండుగ ప్రత్యేకతను గురించి అర్థమయ్యే రీతిలో వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు, లోడి శంకర్, పాఠశాల సిబ్బంది యాదగిరి సూర్య, రజిత, వైష్ణవి మోహన్ రాజు భవాని విజయ నాగరాణి గౌతమి మోనిక నాగలక్ష్మి అఖిల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదకరంగా మారిన పాత ఇండ్ల తొలగింపు

**బీబీనగర్, మార్చి 18 ప్రభాతవార్త:**

మండలంలోని రాఘవాపురం గ్రామంలో ప్రమాదకరంగా మారిన పాత ఇండ్లను బుధవారం తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సిద్ధ గొని శ్రీకాంత్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి రాణి లు మాట్లాడుతూ ప్రమాదకరంగా కూలడానికి ఉన్నవి, సగం కూలిపోయిన ఇండ్లను తొలగించుకోవాలని అన్నారు. గ్రామంలో త్రాగునీరు అందించడంతోపాటు, పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకాలను వర్తింపజేస్తున్నదని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిలివేరు కవిత మహేష్ వార్డు సభ్యులు దొంతి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, తొరుపునూరి రవి, న్యాలపట్ల అజయ్, బండారి అశ్విని రాఘవేందర్, పొట్ట మంగమ్మ నరేందర్, గుంటిమిది విజయలక్ష్మి రవీందర్ పాల్గొన్నారు.



# కెసిఆర్ పాలనలో వ్యవసాయానికి స్వర్ణ యుగం

**గరిడేపల్లి, మార్చి 18, ప్రభాతవార్త :**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్ర వ్యవసాయ రంగం స్వర్ణయుగాన్ని చూసిందని హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, సింగిల్ విండో డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లా నాయక్ అన్నారు. గరిడేపల్లిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పదేళ్ల పాలనలో రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని గుర్తు చేశారు. రైతుబంధు వంటి వినూత్న పథకంతో నేరుగా రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమచేసి రైతన్నలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విస్తరణతో లక్షల ఎకరాలకు నీరందించి, బీడు భూములను సస్యశ్యామలం చేశారన్నారు. రైతు బీమా, ఉచిత విద్యుత్, మార్కెట్ సదుపాయాల మెరుగుదల వంటి చర్యలు రైతుల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొచ్చాయని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన రుణమాఫీ, రైతు భరోసా, ఇన్పుట్ సబ్సిడీ హామీలు అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం ప్రదర్శించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో రైతన్నలు గౌరవంతో జీవించారని, వ్యవసాయం లాభదాయక వృత్తిగా మారిందని, ఆ స్వర్ణయుగాన్ని మళ్లీ తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

# పేద ముస్లిం కుటుంబాలకు, నిత్యావసర సరుకుల పంపిణీ

**హుజూర్‌నగర్ టౌన్, మార్చి 18, ప్రభాతవార్త :**



రంజాన్ మాసం పురస్కరించుకొని శని వారం 25 వ వార్డు పరిధిలోని సీతారాం నగర్ లోని మదీనా మసీద్ ఉర్దూ మద ర్సా విద్యార్థులకు 25 కేజీల బియ్యం, సరుకులు అలాగే మూడు పేద ముస్లిం కుటుంబానికి 25 కేజీల బియ్యం రంజా న్ సరుకులను ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వ ర్యంలో బుధవారం నాయకులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సొసైటీ నాయ కులు సులువ శ్రీను మాట్లాడుతూ రంజా న్ మాసంలో పండగ చేసుకోలేని పేద విద్యా ర్థులు, 3 కుటుంబాలకు మొత్తం గా 100 కేజీల బియ్యం ఇతర పండుగ నిత్యావస ర వస్తువులు అందించామ న్నారు. అలాగే ముందస్తుగా రంజాన్ పండుగ శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సొసైటీ సభ్యులు షేక్ అబ్దుల్ మజీద్, కొడిమెల లక్ష్మణ్, పిల్లి శివశంకర్, దగ్గు బాటి రమేష్, శీలం అశో క్, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు .

# గ్రీన్ ఉడ్ పాఠశాలలో ఉగాది సంబరాలు

**హుజూర్ నగర్ టౌన్, మార్చి18, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ పట్టణంలో గ్రీన్‌ఉడ్ పాఠశాలలో తెలుగు ప్రజల నూతన సంవత్సర ఉగాది పండుగ సంబరాలు అంబరానం టాయి. బుధవారం ముందస్తు ఉగాది వేడుకల సందర్భంగా పాఠశాలను సాంప్రదాయబద్ధంగా మా మిడి తోరణాలతో చక్కగా అలంకరించి ఉగాది పచ్చడి తయారుచేసి విద్యార్థుల కు పంచిన పాఠశాల ఛైర్మన్ తుమ్మ లూర్దు మర్రెడ్డి పంచిపెట్టి అనంతరం మాట్లాడుతూ తెలుగు ప్రజల సంస్కృతి సాంప్రదా యాలు, పండగలపై ప్రతి ఒక్కరికి అవగా హన ఉండాలని అన్నా రు. విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తుమ్మ సరిత, ప్రిన్సిపల్ రాజ రెడ్డి, దేస్కూ ల్ ప్రిన్సిపల్ కృష్ణరావు, భూపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, విధ్యా ర్థులు పాల్గొన్నారు,

# చేసిన పనులకు నిధులు చెల్లించాలి

## పొనుగోడు మాజీ సర్పంచ్ జోగు సరోజనమ్మ



**గరిడేపల్లి, మార్చి 18, ప్రభాతవార్త :** చేసిన పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ ప్రస్తుత సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు బిల్లులు చెల్లించడం లేదని పొనుగోడు మాజీ సర్పంచ్ జోగు సరోజనమ్మ తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తాను సర్పంచిగా పనిచేసిన కాలంలో చేసిన పనులకు ప్రభుత్వం ఆలస్యంగా నిధులు మంజూరు చేయడంతో వాటిని చెల్లించేందుకు ప్రస్తుత నూతన సర్పంచి, పంచాయతీ కార్యదర్శులు నిరాకరిస్తున్నారని ఆమె ఆరోపించారు. 2022 23 సంవత్సరంలో ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ పథకం కింద గ్రామపంచాయతీ నూతన భవనానికి నిధులు మంజూరు కావడంతో పంచాయతీ కార్యాలయ నూతన భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. పంచాయతీ కార్యాలయం నూతన భవనం పూర్తి కావడంతో మొదటి విడత కేంద్ర ప్రభుత్వం 13,28,428 రూపాయలు మంజూరు చేసినట్టు తెలిపారు. సంబంధిత నిధులను మాజీ సర్పంచులకు చెల్లించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ నిధులు చెల్లించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు మూడు సంవత్సరాలుగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కాలేదని, ట్రైడ్, యునైటెడ్ గ్రాంట్ తో పాటు ఓచర్ల బిల్లులకు కూడా నిధులు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో 202324 సంవత్సరానికి సంబంధించిన ట్రైడ్, యునైటెడ్ గ్రాంట్ లకు 8, 83 వేల 633 రూపాయలు నిధులు విడుదలయ్యాయి అని తెలిపారు. దీంతోపాటు 202425 సంవత్సరానికి కూడా 18 లక్షల 57 వేల 484 రూపాయలు విడుదలయ్యాయని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేసిన మొత్తం 28,51,117 రూపాయలను విడుదల చేయగా పొనుగోడు గ్రామపంచాయతీ నందు జమ అయ్యాయని తెలిపారు. చేసిన పనులకు సంబంధించిన అన్ని బిల్లులు అధికారులకు సమర్పించడం జరిగిందని తెలిపారు. పనులు పూర్తయి బిల్లులతో సహా అందించినట్లు తెలిపారు. మొత్తం చేసిన పనులకు 28 లక్షల పదమూడువేల527 రావాల్సి ఉండగా ప్రభుత్వం విడుదల చేసిన డబ్బులను చెల్లించడం లేదని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేసినట్లు ఆమె వివరించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని గతంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులను చెల్లించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# ఉద్యోగం కోసం దళారులను నమ్మి మోసపోవద్దు

## జోగు అరవింద రెడ్డి



**గరిడేపల్లి, మార్చి 18, ప్రభాతవార్త :** ఉద్యోగం కోసం దళారుల మాట నమ్మి మోసపోవద్దని పొనుగోడు ఉప సర్పంచ్ జోగు అరవింద రెడ్డి కోరారు. గరిడేపల్లి లో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ మల్టీ పర్పస్ వర్కర్లుగా ఉద్యోగం ఇప్పిస్తామంటూ చెప్పే మాయమాటలు నమ్మి దళారుల చేతిలో అమాయకులు మోసపోవద్దని ఆయన తెలిపారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో పంచాయతీ వర్కర్లుగా మల్టీపర్పస్ విధానంతో కొందరిని తీసుకుంటామంటూ జరుగుతున్న ప్రచారాన్ని అదునుగా తీసుకొని కొంతమంది దళారీలు అమాయకుల వద్ద ఒక్కొక్కరి నుంచి లక్ష రూపాయలు తీసుకొని ఉద్యోగం ఇప్పిస్తానంటున్నారని ఆయన తెలిపారు. కొంతమంది దళారులు అమాయకుల వద్ద లక్షల రూపాయలు తీసుకుంటూ చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు తన దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు. మల్టీపర్పస్ ను రాష్ట్రవ్యాప్తంగా తీసుకోవడం జరుగుతుందని అలా కాకుండా ఏ ఒక్క మండలానికి, గ్రామం వరకే ఎలా తీసుకుంటారని ఆయన ప్రశ్నించారు. మల్టీపర్పస్ వర్కర్లుగా చేరేవారు దళారీల మాట నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దు అని కోరారు. సిబ్బంది కొరతతో ప్రభుత్వం నిబంధనల మేరకు ఆన్లైన్ విధానం ద్వారా మల్టీపర్పస్ వర్గాలను తీసుకుంటారని తెలిపారు. మల్టీపర్పస్ విధానం ద్వారా సిబ్బందిని తీసుకోవాలని ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి సర్క్యులర్ విడుదల కాలేదని ఆయన వివరించారు. ప్రభుత్వానికి, అధికారులకు సంబంధం లేకుండా కేవలం దళారులు అమాయకులను మోసం చేసి డబ్బులు వసూలు చేస్తున్నారని, వీరిని నమ్మి డబ్బులు ఇచ్చి మల్టీపర్పస్ వర్కర్లుగా అక్రమ మార్గంలో చేరిన వారిని తాత్కాలికంగా పని చేయించుకుని ఏ క్షణంలోనైనా వారిని తొలగిస్తారని తెలిపారు. దీని దృష్టిలో పెట్టుకొని ఎవరూ కూడా దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని ఆయన హెచ్చరించారు.

# సిసి రహదారులకు ఇరువైపులా మట్టితో పూడ్చివేయాలి

**నేరేడుచర్ల మార్చి 18 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సిపాలిటీలో నిర్మిస్తున్న అంతర్గత సిసి రహదారులకు ఇరువైపులా మట్టితో పూడ్చివేసి కంప చెట్లను తొలగించాలనిసిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడుధూళిపాళధనుంజ యనాయుడు కోరారు బుధవారం నేరేడుచర్ల లోని వివిధ వార్డులలో ఉన్న సిసి రోడ్లను రోడ్డుకి ఇరువైపులా ఉన్న కంప చెట్లను సిపిఐ బృందంతో కలిసి పరిశీలించి న సందర్భంగా మాట్లాడుతూమంత్రి ఉత్తమ్ అంతర్గత రోడ్లకు వందలాది కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నప్పటికీ ఇటీవల కాలంలో వేసిన సిసి రోడ్లకు ఇరువైపులా మట్టి పోయడం లేదని ఎదురెదురుగా వాహనాలు వస్తే రోడ్డు దిగే పరిస్థితి లేదని విచారణ వ్యక్తం చేశారు. పట్టణంలోని అనేక చికెన్ దుకాణాల ముందు వ్యర్థాలు పేరుకు పోతున్నాయని, వారు కనీసం డస్ట్ బిన్ ఉపయోగించకున్నా అడిగే నాథుడు లేడని, రోడ్డుకి ఇరువైపులా కంపచెట్లు పెరిగి రోడ్డు మీదికి వస్తున్నాయని అటుపక్క కంప చెట్లు ఇటుపక్క కంపచెట్టు పెరగడం వల్ల వాహనాలకు పంక్చర్లు అవుతున్నాయని, తక్షణమే వాటికి తొలగించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అన్నారు, ఆయన వెంట మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏలక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ సిపిఐ నాయకుడు శీలం రాంబాబు లు ఉన్నారు

# నేరేడుచర్లలో ఇఫ్తార్ విందు

## మూడు మండలాల నుండి తరలివచ్చిన ముస్లిం సోదరులు

**నేరేడుచర్ల మార్చి 18 ప్రభాతవార్త** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు స్థానిక ఏ వన్ ఫంక్షన్ హాల్ లో అధికారులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి మండలాల లోని ముస్లిం సోదరులకు తహసిల్దార్ లు సురగి సైదులు, కమలాకర్, నలబోలు స్రవంతిల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందుతో పాటు తోఫా పంపిణీ చేశారు. మూడు మండలాల నుండి ముస్లిం సోదరులు భారీగా హాజరయ్యారు. సాయంత్రం 6 గంటల అనంతరం ముస్లిం మత పెద్దలు ప్రత్యేక నమాజు చేశారు అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన నేరేడుచర్ల మున్సిపల్ ఛైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, వైస్ ఛైర్మన్ నూకల సందీప్ రెడ్డి లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. నేరేడుచర్ల పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల లోని ముస్లిం సోదరులకు ఎటువంటి సమస్య ఉన్నా మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. ముస్లింల సంక్షేమలకి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ముస్లింలందరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేయడానికి కృషి చేస్తామన్నారు, షాదిఖాన్లకు, మసీదులు, ఈద్గాల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భారీ స్థాయిలో నిధులు విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారుముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి ఖాసిం , ముస్లిం మైనారిటీ అధ్యక్షులు ఎండి ఖాదర్ బాషా పెద్ద మసీదు అధ్యక్షులు ఎండి ఇబ్రహీం, ఎండి హుస్సేన్, ఎండి భాష, కౌన్సిలర్లు ఎండి ఖలీం, బొలిశెట్టి లక్ష్మయ్య, శ్రీకాంత్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, మత్స్య సహకార సంఘం ఛైర్మన్ యామిని వీరయ్య మాజీ మున్సిపల్ ఛైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, నాయకులు వల్లంశెట్ల రమేష్ బాబు, బెల్లంకొండ నరసింహారావు, ఆకారపు వెంకటేశ్వర్లు, కొణతం ఆదిరెడ్డి, రణపంగ నాగయ్య, యారవ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## పీఆర్సీ తక్షణమే అమలు చేసి పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

**యాదాద్రిభువనగిరి బ్యూరో (ప్రభాతవార్త)**

:ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై యాదాద్రి భువనగిరి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ గళమెత్తింది. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో పీఆర్సీ అమలు, డీఏల విడుదల, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపులపై ప్రభుత్వాన్ని నిలదీసింది. జిల్లా అధ్యక్షుడు సి. జగన్మోహన్ ప్రసాద్, కార్యదర్శి సి.హెచ్. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మందడి ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ 2023 నుంచి పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, నాలుగు డీఏలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు బకాయిలు చెల్లించడంలో జరుగుతున్న ఆలస్యం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. బకాయిల కోసం ఎదురు చూస్తూ సుమారు 60 మంది ఉద్యోగులు వైద్య ఖర్చులు భరించలేక ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎంప్లాయి హెల్త్ స్కీంను ఏప్రిల్ 1, 2026 నుంచి అమలు చేయాలని, అన్ని శాఖల్లో ప్రమోషన్ కమిటీలు ఏర్పాటు చేసి అర్హులైన వారికి పదోన్నతులు ఇవ్వాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ ప్రసాద్ మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీ పరిధికి సమీపంలో పనిచేస్తున్న జిల్లా ఉద్యోగులకు 24 శాతం హెచ్‌ఆర్‌ఏ అమలు చేయాలని కలెక్టర్‌కు ఇప్పటికే వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను జిల్లా, రాష్ట్ర స్థాయిలకు తీసుకెళ్లి పరిష్కారం సాధిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఈఓగా పదోన్నతి పొందిన జిల్లా కార్యదర్శి సి.హెచ్. శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ నాయకులు వెంకట్ రామిరెడ్డి, హరికృష్ణ, సాయికృష్ణ, రోజారాణి, సైదులు, శ్రీనివాస్ రెడ్డి, అజీజ్ అలీ ఖాన్, శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, ప్రసాద్, బాలమణి, భరత్, చంద్రారెడ్డి, డా. పి. చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా యాదవుల ఐక్యతే అవసరం



**మోత్కూర్,మార్చి18 ప్రభాతవార్త:**

మోత్కూర్‌లో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన యాదవ కౌన్సిలర్లు కొండ శోభా స్వామల్లు, నల్ల మధు లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అఖిలభారత యాదవ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా శ్రీను యాదవ్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా యాదవులు ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఎన్నికల్లో తమ వర్గానికి చెందిన అభ్యర్థులను గెలిపించుకోవాలంటే ఐక్యతే ప్రధాన ఆయుధమని స్పష్టం చేశారు.సమాజ అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలంటే విభేదాలు పక్కనబెట్టి ఒకే వేదికపై ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఐక్యంగా ఉంటేనే యాదవుల శక్తి మరింత బలపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి యాదవ సంఘం అధ్యక్షుడు పురుగుల మల్లయ్య అధ్యక్షత వహించగా, ఉపాధ్యక్షులు జంగా వెంకట నరసయ్య, నాయకులు అవిశెట్టి స్వామి, గజ్జి మల్లేష్, జంగ నరసయ్య, జంగ సతీష్, పురుగుల రమేష్, పురుగుల లింగయ్య, మేడబోయిన నరేష్, పురుగుల శ్రీను, అవిశెట్టి ముత్యం, పురుగుల బిక్షం, వర్రె రాములు, జంగా శివ, పురుగుల సమ్మయ్య, బుర్ర శివ మల్లేష్, దండె బోయిన వెంకన్న, అవిశెట్టి భాస్కర్, జంగ నరేష్, జంగ సురేష్, వడకాల సుదర్శన్, వరకాల యాదగిరి, నల్ల పకీరు, గట్టు నాగరాజు, గట్టు మల్లేష్, దండ బోయిన నరేష్, జంగ కొమురయ్య, జంగా ఐలయ్య, పురుగుల సారయ్య, జంగ సుధాకర్, కనకయ్య, జటంగి పరుశరాములు, జటింగ్ అశోక్, బుడిగ మచ్చ గిరి, మల్లయ్య తదితరులు హాజరయ్యారు.

## నిషేధిత జాబితాల నుంచి పేదల ఇళ్లను తొలగించాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**



రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22(ఎ) కారణంగా సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అసెంబ్లీ వేదికగా ప్రస్తావించారు. పేదలు, మధ్యతరగతి ప్రజలు తమ సొంత ఇళ్ల స్థలాలను అమ్ముకోవడం గానీ, బ్యాంకు రుణాలు పొందడం గానీ చేయలేని పరిస్థితి నెలకొన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన అయిలయ్య, రాజకీయ లబ్ధికోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ బాధిత కుటుంబాల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ భూములను ఇళ్ల స్థలాలుగా కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. అదే దిశగా ప్రస్తుతం కూడా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు గృహాలు అందిస్తున్నామని తెలిపారు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి అర్హులైన పేదల ఇళ్లను, ప్లాట్లను వెంటనే నిషేధిత జాబితా నుంచి తొలగించి,క్రయవిక్రయాలకు అనుమతి కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## అక్రమ అరెస్టుకు నిరసనగా రాస్తారోకో

**గుండాల, మార్చి 18 ప్రభాతవార్త**



: గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టును నిరసిస్తూ గుండాల మండల కేంద్రంలో కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. హైదరాబాద్‌లోని సుందరయ్య పార్కు వద్ద శాంతియుతంగా తమ న్యాయమైన హక్కుల సాధన కోసం నిరసన చేపట్టిన గ్రామపంచాయతీ కార్మికులను పోలీసులు అరెస్టు చేసి, నగర పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల నాయకుడు ఇటికల పరశురాములు మాట్లాడుతూ, గత ఆరు నెలలుగా కార్మికులకు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల సమయంలో కార్మికులతో ఎన్నికల డ్యూటీలు చేయించుకుని కూడా ఒక్క రూపాయి చెల్లించలేదని ఆరోపించారు. దీనిపై సంబంధిత ఎంపీడీవోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించి, ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని, గ్రామపంచాయతీల్లో అమలు చేస్తున్న మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కూడా డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో శిరిపురం యాదయ్య, అన్నేపర్తి గిరి తదితర గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

### 90 రోజుల ప్రణాళికలను పరిశీలించిన సర్పంచ్ శ్రీనివాస్

**రామన్నపేట, మార్చి 18 ప్రభాతవార్త**

మండలంలోని పల్లివాడలో బుధవారం 90 రోజుల ప్రణాళికల భాగంగా స్థానిక పాఠశాలను గ్రామ సర్పంచి కమ్మంపాటి శ్రీనివాస్, కార్యదర్శి వెంకటేశం లు, వారితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధారా ణి ఉపాధ్యాయులు పాల్గొని సహ పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది పర్వదినాన్ని, అలాగే రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని వారు సూచించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు కలిసి ఉగాది పచ్చడిని తయారుచేసి పలువురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఉద్యోగులు ప్రవీణ్ , టెక్నికల్ అసిస్టెంట్ సుచరిత, కృష్ణ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## మోత్కూర్‌లో గ్యాస్ సెగ:

**పండుగ వేళ వినియోగదారుల అవస్థలు**

**సిలిండర్లు తగినంత స్థాయిలో ఉన్నాయన్న అధికారులు**

**మోత్కూర్ మార్చి 17 ప్రభాతవార్త:**



ఉగాది పండుగ పూట మోత్కూర్ మండల గ్యాస్ కొరత గుబులు పుట్టించింది. కొత్త ఏడాదిని సంతోషంగా ఆహ్వానించాల్సిన తరుణంలో, వంట గ్యాస్ దొరక్క సామాన్య ప్రజలు అల్లాడిపోతున్నారు. గత మూడు రోజులుగా మండలంలో గ్యాస్ సరఫరా నిలిచిపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురువారం ఉగాది పండుగ కావడంతో ఇళ్లలో పిండివంటలు, భోజనాల తయారీకి గ్యాస్ లేకపోవడం గృహిణులను ఆందోళనకు గురయ్యారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచే వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్దకు చేరుకుని, బుకింగ్ కోసం భారీగా క్యూ కట్టారు. ఎండను సైతం లెక్కచేయకుండా గంటల తరబడి నిలబడి వేచి చూశారు.గత నాలుగు రోజులుగా గ్యాస్ సరఫరాలో అంతరాయం కలగడం, ఏజెన్సీ నిర్వాహకుల నుంచి సరైన సమాధానం రాకపోవడంతో వినియోగదారుల సహనం నశించింది. బుధవారం ఉదయం ఒక్కసారిగా గ్యాస్ కార్యాలయంపై విరుచుకుపడ్డారు. పండుగ వస్తుందని తెలిసి కూడా ముందస్తుగా నిల్వలు ఎందుకు ఉంచలేదని నిలదీశారు. సరిగ్గా అదే సమయంలో గ్యాస్ సిలిండర్లతో కూడిన వాహనం గోదాముకు చేరుకోవడంతో, సమాచారం అందుకున్న వినియోగదారులు వాహనంపైకి ఎగబడ్డారు. ఒకరిని నెట్టుకుంటూ ఒకరు సిలిండర్ల కోసం పోటీ పడ్డారు. అటు ఉగాది పండుగ పనులు, ఇటు గ్యాస్ కొరత వెరసి మోత్కూర్ వాసులకు ఈ పండుగ చేదు అనుభవాన్ని మిగిల్చింది. కొంతమేర గ్యాస్ సిలిండర్ల సరఫరా జరగడంతో వినియోదారులు ఊపిరి పీల్చుకున్నారు. గ్యాస్ సిలిండర్లు తగినంత స్థాయిలో ఉన్నాయని వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు.

## సాగునీరు, రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి

**అడ్డగూడూరు, మార్చి 18 ప్రభాతవార్త:**



మండలానికి సాగునీరు అందించేందుకు బునాది కాల్వ పనులు వెంటనే చేపట్టాలని బుధవారం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చేడే చంద్రయ్య డిమాండ్ చేశారు. గురజాల–జానకీపురం డబుల్ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. రైతుబంధు నిధులు వెంటనే జమ చేయాలని, రూ.2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ వ్యాఖ్యలను వక్రీకరించి దళితులపై దాడులు చేస్తున్న వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశానికి సోలిపురం నాగిరెడ్డి అధ్యక్షత వహించగా, సిపిఐ నాయకులు రేకల శ్రీనివాస్, ఉప్పుల శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్సు రద్దు

**యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త):**

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని యాదాద్రి భువనగిరి జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణ హెచ్చరించారు. నిబంధనలు పాటించని వాహనదారుల లైసెన్సులను రద్దు చేయడం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బుధవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో మాట్లాడిన ఆయన, 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 15 వరకు మొత్తం 337 డ్రైవింగ్ లైసెన్సులను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రధాన కారణంగా నిలిచిందని తెలిపారు. ఈ క్రమంలో 207 కేసులు నమోదు అయినట్లు చెప్పారు. ప్రమాదాలకు సంబంధించిన కేసుల్లో లైసెన్సు సస్పెన్షన్ గరిష్ఠంగా ఆరు నెలల వరకు అమల్లో ఉంటుందని, మిగతా డ్రంక్ అండ్ డ్రైవ్, కోర్టు కేసులు, ఓవర్‌లోడ్ వంటి కేసుల్లో సాధారణంగా మూడు నెలల వరకు లైసెన్సు రద్దు ఉంటుందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత దృష్ట్యా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు కొనసాగుతాయని, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా వాహనాలు నడపాలని సూచించారు.

## రామాలయంలో నేడు పంచాంగ శ్రవణ కార్యక్రమం

హుజూర్ నగర్ టౌన్, మార్చి 18, ప్రభాత వార్త : హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి ఆలయంలో గురువారం తెలుగువారి నూతన సంవత్సర ఉగాది పండుగ పురస్కరించుకొని సాయంత్రం ఐదు గంటలకు పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహ ణాధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పుర ప్రముఖు లు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు

## బూరుగడ్డ దేవాలయ పాలకవర్గ సభ్యుల నియామకం

హుజూర్ నగర్ రూరల్,మార్చి 18 ,ప్రభాతవార్త : మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరహాలక్ష్మీ నరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానమునకు నూతన ధర్మకర్తల మండలి సభ్యులను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ బుధవారం ఉత్తర్వులు జారీచేసినట్లు ఆలయ ఈవో ఎంపీ లక్ష్మణ రావు ప్రకటనలో తెలిపారు. సభ్యులుగా యరగాని బిక్షం , యరగాని సతీష్ , పార్లబోయిన గంగయ్య, గూడెపు నాగలింగం , పిట్టల గురవయ్య , అద్దంకి సంధ్య , కస్తాల శంకర్ లను ఎక్స్ అఫిషియో మెంబర్ గా దేవాలయ ప్రధాన అర్చకులు ముడుంబై హరీష్ కుమార్ ఆచార్యులు ను నియమించినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు . పాలకవర్గం ఈనెల 20 న దేవాలయ ప్రాంగణంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మిర్యాలగూడెం డివిజన్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో ప్రమాణ స్వీకారం చేసి అదే రోజు మొదటి ప్రత్యేక సమావేశంలో ట్రస్ట్ చైర్మన్ ను ఎన్నోకొనునున్నట్లు ఈవో తెలిపారు .

## పంచాయతీరాజ్ చట్టంపై వార్డు సభ్యులకు అవగాహన కార్యక్రమం

రాజాపేట, మార్చి 18 ప్రభాతవార్త ఈనెల 23వ తేదీ నుండి రాజపేట మండలంలోని అన్ని గ్రామాల వార్డు సభ్యులకు పంచాయతీరాజ్ చట్టం పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నాగవేణి తెలిపారు. బుధవారం ఆమె ఎంపీ ఓ ఆవుల కిషన్ తో కలిసి విలేకరులకు వివరాలు చెప్పారు. మండలంలోని 23 గ్రామపంచాయతీలలో 205 మంది వార్డు సభ్యులు ఉండగా రెండు గ్రూపులుగా విభజించి ఒక్కొక్క గ్రూపుకు ఆరు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈనెల 23వ తేదీ నుండి 23వ తేదీ వరకు మొదటి బ్యాచ్ కు శిక్షణ ఇవ్వనున్నట్లు, 30వ తేదీ నుండి వచ్చే నెల ఏప్రిల్ 4వ తేదీ వరకు రెండవ బ్యాచ్కు అవగాహన కల్పించనున్నట్లు ఎంపీడీవో వివరించారు. సోరీ మీకు పాదాభివందనం మొదటి విడతలో 202 మందికి, రెండవ విడతలో 203 మందికి వార్డు సభ్యులకు శిక్షణ ఉంటుందన్నారు. మొదటి విడత రఘునాథపురం చల్లూరు వెంకటాపురం సోమవారం, కాల్వపల్లి కొత్తజాల బేగంపేట, మొల్ల గూడెం బొందుగుల పారుపల్లి బూరుగుపల్లి గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు శిక్షణ పొందుతారని, రెండవ విడతలో జాల కొండ్రెడ్డి చెరువు కుర్రారం లక్ష్మక్క పల్లి బసంతాపురం, నరసాపురం పాముకుంట పుట్టగూడెం రాజాపేట రేణిగుంట సింగారం నమిల గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు శిక్షణ పొందుతారని రాజపేట మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. వార్డు సభ్యులందరూ ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన. సీఈవో



ఆలేరు, మార్చి 18,ప్రభాతవార్త: ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సీఈవో శోభరాణి సందర్శించారు ఈ సందర్భంగా అధికారులతో పాటు ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యాలయ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి హామీ సిబ్బందితో సమావేశమై జరుగుతున్న పనులపై సమీక్ష నిర్వహించి, పనుల పర్యవేక్షణపై సూచనలు ఇచ్చారు. అనంతరం కొలనుపాక గ్రామాన్ని క్షేత్ర స్థాయిలో సందర్శించి గ్రామ నర్సరీ, కమ్యూనిటీ సానిటరీ టాయిలెట్ నిర్మాణ పనులు,సీసీ రోడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, సూపరింటెండెంట్ హరిత దేవి, ఏపీఓ అరుణ కుమారి, ఈసి వై. రామచంద్రయ్య చారి, టి.ఏ మానస, సి.ఓ సరళ, కార్యాలయ సిబ్బంది కొలనుపాక గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

### సిఐటియు జిల్లా కార్యదర్శి యం.డి సలీం



తిప్పర్తి మార్చి 18ప్రభాత వార్త గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్క రించాలని అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని గ్రామ పంచాయతీ కార్మికులకు సపరేట్ గ్రాంట్ ఏర్పాటుచేసి వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి యం.డి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం గ్రామపంచాయతీ కార్మికులు ఆధ్వర్యంలో తిప్పర్తి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. మంగళవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కార్మికులను సిఐటియు నాయకులను అక్రమ అరెస్టులు చేసి నిర్బంధించడానికి నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ శాంతియుతంగా ధర్నా చేయడానికి వెళుతున్న నాయకులను మరియు కార్మికులను అరెస్టు చేయడం నిర్బంధించడం సరైన పద్ధతి కాదని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రమాద బీమా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కార్మికులకు వేతనాల కోసం సపరేట్ గ్రాంట్ ఏర్పాటు చేసి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో కార్మికులు సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ కెవిపిఎస్ జిల్లా నాయకులు బొల్లు రవికుమార్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కంచర్ల జానయ్య నాయకులు శరత్ అశోక్ రెడ్డి రాజు శివ మైసయ్య జానీ వెంకటమ్మ జానమ్మ మరియమ్మ పద్మ చిన్న వెంకటమ్మ మల్లమ్మ పరమేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## మైనార్టీలకు ప్రభుత్వం పథకాలను సద్వినియం చేసుకోవాలి

### ఆర్డీవో వి శ్రీనివాసులు




హుజూర్ నగర్ టౌన్, మార్చి 18, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిఓ వీ శ్రీనివాసులు అన్నారు. బుధవారం రాత్రి హుజూర్ నగర్ పట్టణంలోని ఉస్మానియా మసీదులో ప్రభుత్వం ఏర్పాటుచేసిన దావతి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ పరంగా రంజాన్ మాసంలో నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా తో పాటు ఒకరోజు ప్రభుత్వం లాంఛనంగా ఇఫ్తార్ విందు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఉపవాస దీక్షలుంటున్న ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు లు మాట్లాడుతూ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేస్తుందని అన్నారు. నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముస్లిం మైనార్టీ అభివృద్ధి కోసం షాది ఖానాలు, ఈద్గాల అభివృద్ధి తో పాటు షాది ముబారక్ వంటి పథకాలను అందించి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కఠినమైన ఉపవాస దీక్షలో ఉంటున్న ముస్లింలకు ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో గొప్ప విషయం అన్నారు. హిందూ ముస్లింలు ఐక్యంగా కలిసి ముందుకు నడవాలని కోరారు. అందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కోతి సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు వల్లపుదాసు కృష్ణ, నాయకులు శిల శ్రీను కూర నాగేశ్వరావు, చంద్రశేఖర్, దగ్గుబా టి బాబురావు, సైదులు, తేజావత్ రవి నాయక్ మైనార్టీ నాయకులు రఫీ, సైదా జానీ బాజీవుల్లా, జానీ పాషా, షఫీ, జానీమియా, మున్నా రహీం తదితర నాయకులు పాల్గొన్నారు

## రాజాపేట ఆడపడుచు గాయని శోభారాణికి ఘన సత్కారం

రాజాపేట మార్చి 18 ప్రభాతవార్త




రాజాపేట కు చెందిన ప్రముఖ గాయకురాలు పబ్బోజు శోభారానికి హైదరాబాదులో ఘన సత్కారం లభించింది. స్ఫూర్తి ఆర్ట్స్ వర్ధిని ప్రియ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈ అరుదైన గౌరవం ఆమెకు దక్కింది. ఈ కార్యక్రమంలో సినీ రాజకీయ వ్యాపార ప్రముఖులు పాల్గొని పబ్బోజు శోభారాణిని అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం 97 ప్రోగ్రెస్

రాజాపేట మార్చి 18 ప్రభాతవార్త రాజాపేట మండలంలో ఇందిరమ్మండ్ల నిర్మాణం 97 ప్రోగ్రెస్ ఉంది. ఏఈ వేముల వివేక్ మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిస్థితిని వివరించారు. మొత్తం 484 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి కాగా 473 ఇండ్లు వివిధ దశలలో ఉన్నాయని 11 ఇండ్లు నిర్మాణాలు మొదలుకాలేదని చెప్పారు. పూర్తిగా 50 ఇండ్లు నిర్మాణం కాగా 252 ఇండ్లు స్లాబ్ లెవెల్ లో ఉన్నాయన్నారు. వచ్చే నెలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తికానున్నాయని చెప్పారు

## ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి 18



తెలుగువారి నూతన సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకొని శ్రీ పరాభవ నామ సంవత్సర ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని,రాశి ఫలాలను అర్చకులు శ్రవణం చేయనున్నారని,అదేవిధంగా సాయంత్రం శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా ఉత్సవాలకు అంకురార్పణ కార్యక్రమం నిర్వహించనున్నామని ఆలయ నిర్వాహకులు, శ్రీరామదాసు సేవాసమితి అధ్యక్షులు ఉంద్రా లింగారెడ్డి భాగ్యమ్మ దంపతులు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన మాస కళ్యాణోత్సవం అనంతరం ఆలయంలో నిర్వహించనున్న ఉగాది ఉత్సవాల లో ప్రతి ఒక్కరూ పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## ముందస్తు ఉగాది వేడుకలు

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త: మెట్పల్లి పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం ముందస్తు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని తెలుగు నూతన సంవత్సర వేడుకను కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మరియు అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. అందరికీ ముందస్తుగా ఉగాది శుభాకాంక్షలు తెలియ జేసారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.